https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

శుక్రవారం | 07-03- 2025 | సంపుటి: 15 , సంచిక: 337 | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com




కార్మికుల ఆచూకీ కోసం

## క్యాండీవర్ శునకాలు!

**13 రోజులు గడిచినా.. 8 మంది జాడ తెలియలే**

**సొరంగంలో కన్వేయర్ బెల్టు ట్రయల్ రన్**

నాగర్‌కర్నూల్ మార్చి 6: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికుల ఆచూకీని కనుగొనేందుకు సర్కారు సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఇందు కోసం కేరళ నుంచి ప్రత్యేక శునకాలను రప్పించింది. మరోవైపు కన్వేయర్ బెల్టు ట్రయల్ రన్ కూడా కొనసాగుతోంది. 13 రోజులు గడిచినా గల్లంతైన 8 మంది కార్మికుల ఆచూకీ లభించలేదు. సహాయక చర్యల్లో భాగంగా ఆర్మీ, నేవీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫల సిబ్బంది జీపీఆర్ ద్వారా సెన్సార్లను భూమి లోపలికి పంపించి కార్మికుల ఆనవాళ్ల కోసం ప్రయత్నించిన సంగతి తెలిసిందే. అయితే బురద నీటితో కూడిన ప్రాంతంలో జీపీఆర్ వ్యవస్థ వారి ఆచూకీని పసిగట్టలేకపోయింది.

తరువాయి 2వ పేజీలో...

టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ

# ట్రస్టు బోర్డు

## రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు

**ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ**

**30 వేల ఎకరాల్లో అభివృద్ధి.. 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ' ఏర్పాటు**

**హెచ్ఎండీఏ పరిధిలోని 36 గ్రామాలు కూడా బదిలీ**

**రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు**



హైదరాబాద్, మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి): షెడ్యూల్డు కులాల (ఎస్సీ) వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సర్వేలు, కమిషన్ల నివేదికలు, మేధావులు, కుల సంఘాల అభిప్రాయాల ఆధారంగా విస్తృత కసరత్తు చేసి, చట్టాల రూపకల్పనకు మార్గాన్ని సుగమం చేసింది. ఈ మేరకు మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుతోపాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతంబీ విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రెండు ముసాయిదా బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. వీటిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రానికి తమ వాణిని వినిపించాలని తీర్మానించింది. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంజరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9 గంటల వరకూ ఆరు గంటలపాటు సుదీర్ఘంగా కొనసాగింది. అనంతరం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్ నిర్ణయాలను విలేకరులకు వెల్లడించారు.

తరువాయి 2వ పేజీలో...



ఉద్యమకారుల ఆకాంక్షలు

# నెరవేర్చేది బీజేపీనే

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ దుష్ప్రచారాన్ని జనం పట్టించుకోలేదు**

**మంత్రులకు ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారు : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేసినా ప్రజలు పట్టించుకోలేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల హామీలను అమలు చేయకుండా, తమపై ఎదురుదాడి చేశారని మండిపడ్డారు. పదేళ్లు తామే అధికారంలో ఉంటామని చెప్పిన కాంగ్రెస్ మంత్రులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారని విమర్శించారు. 'ఇది రెఫరెండమా..? కాదా..? రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతనా..?' అన్నది కాంగ్రెస్ ఆత్మ విమర్శ చేసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. గెలిచిన అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు రాకేశ్‌రెడ్డి,

తరువాయి 2వ పేజీలో...

'లెన్స్‌కార్ట్'తో తెలంగాణ బ్రాండ్

# విశ్వవ్యాప్తం

**1500 కోట్లతో రావిర్యాలలో లెన్స్‌కార్ట్ ప్లాంట్..2 వేల మందికి ఉద్యోగాలు: మంత్రి దుద్దిళ్ల**




హైదరాబాద్, మహేశ్వరం, మార్చి6 : ప్రపంచంలోనే అతిపెద్ద.. కళ్లద్దాల తయారీ పరిశ్రమ కార్యకలాపాలు అతి త్వరలోనే తెలంగాణలో ప్రారంభం కానున్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు అన్నారు. ప్రముఖ కళ్లజోళ్ల బ్రాండ్ లెన్స్‌కార్ట్ ఏర్పాటు చేస్తున్న ఈ పరిశ్రమతో తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం కానుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ సమీపంలోని రావిర్యాలలో 50 ఎకరాల్లో

తరువాయి 2వ పేజీలో...

# ముప్పు ముంగిట శ్రీశైలం!

**స్పిల్‌వే దిగువన 120 మీటర్ల లోతైన గుంత.. పునాదుల కిందకూ విస్తరించిందని అనుమానం**

**ఏడాది కిందటే ఏపీకి ఎన్‌డీఎస్ఏ నివేదిక - తాజాగా తెలంగాణ ఈఎన్‌సీ ఫిర్యాదుతో వెలుగులోకి..**



హైదరాబాద్, మార్చి 6 : శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదపు అంచున ఉందని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) నిపుణుల కమిటీ ఏడాది క్రితమే తేల్చింది. జలాశయం కింద భూగర్భంలోని రాతిఫలకాల మధ్య బలహీన అతుకులున్నాయని, అనుబంధ జాయింట్ల మధ్య దూరం పెరిగితే డ్యామ్ పునాదులు రక్షణను కోల్పోయే ప్రమాదం ఉందని అంచనా వేసింది. డ్యామ్ దిగువన ఏర్పడిన భారీ గొయ్యి 120 మీటర్ల లోతు ఉందని, డ్యామ్ పునాదుల కన్నా కిందకు ఆ గుంత విస్తరించి ఉండే అవకాశం ఉందని పేర్కొంది. జలాశయం భద్రత దృష్ట్యా తక్షణమే తగిన అధ్యయనాలు చేసి, మరమ్మతులకు ఉపక్రమించాలని సిఫారసు చేసింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 7-9 మధ్య ఎన్‌డీఎసఏ సభ్యులు(విపత్తుల నిర్వహణ) వివేక్ త్రిపాఠి నేతృత్వంలో నిపుణుల కమిటీ శ్రీశైలం జలాశయాన్ని సందర్శించి.. అదే నెలలో నివేదికను సమర్పించింది. తాజాగా శ్రీశైలం డ్యామ్ ప్రమాదపు అంచున ఉన్నా ఏపీ పట్టించుకోవడం లేదంటూ తెలంగాణ ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ ఎన్‌డీఎసఏకు లేఖ రాయగా.. ఏడాది కిందట నిపుణుల బృందం ఇచ్చిన నివేదిక తాజాగా వెలుగులోకి వచ్చింది.

**ఇవీ సిఫారసులు..**

శ్రీశైలం జలాశయం దిగువన డైక్/కాఫర్ డ్యామ్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి.

భారీ గొయ్యికి రెండు వైపులా రాతిఫలకాలకు బోల్టులు అమర్చి కాంక్రీట్‌తో రీఎన్‌ఫోర్స్ చేయాలి.

గొయ్యి పరిమాణం మరింత పెరగకుండా జలాశయం గేట్ల నిర్వహణలో మార్పులు చేయాలి.

జలాశయం పునాదుల వరకు గుంత విస్తరించిందా? లేదా? అని డ్రిల్లింగ్ ద్వారా నిర్ధారించాలి.

ఎగువన ఎడమగట్టుకు రక్షణగా నిర్మించిన గోడ, పియర్, స్పిల్‌వే ఎగువ భాగానికి మరమ్మతు చేపట్టాలి.

17/18 బ్లాకులకు రెండో చోట్ల అడ్డంగా వచ్చిన పగుళ్లకు మరమ్మతు చేయాలి.

తరువాయి 2వ పేజీలో...

బండి వ్యాఖ్యలు ఆయన రాజకీయ

# అవగాహన లేమికి నిదర్శనం

**- దమ్ముంటే కేంద్రం నుంచి నిధులు తేవాలి: మంత్రి పొన్నం**



హైదరాబాద్, మార్చి 6 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ వ్యాఖ్యలు బండిసంజయ్ రాజకీయ అవగాహనా లేమికి నిదర్శనమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించగా, తామూ బీజేపీకి త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఏకమై కాంగ్రెసను ఓడించాయని జీవన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మైత్రిని మరింత బహిర్గతం చేశాయని మంత్రి పొన్నం పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలోనే ఉన్నాయని, అయినా బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థిని నిలబెట్టకుండా వారు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొచ్చి చూపాలని, రామగుండం నుంచి హైదరాబాద్ వరకు 8 వరుసల రహదారి నిర్మాణం చేపట్టి చూపాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యామని, ఇది భవిష్యత్తు ఎన్నికలపై ఎలాంటి ప్రభావమూ చూపదని స్పష్టం చేశారు. ఓటమిపై సమీక్షించుకుంటామని పొన్నం చెప్పారు. బీజేపీకి ఇప్పటికే తాము ఎన్నో గిఫ్టులు ఇచ్చామని, త్వరలో ఆ పార్టీకి మరో గిఫ్ట్ కూడా ఇస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడగొట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల తీర్పును గౌరవిస్తున్నామని శ్రీధర్‌బాబు చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఏకమై కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టనప్పుడే వారు ఏం చేయబోతున్నారో స్పష్టమైందని ఆయన అన్నారు.



## 12 నుంచి బడ్జెట్ సమావేశాలు!

**వర్గీకరణ, బీసీ బిల్లులకు ఆమోదం**

**ఒకట్రెండోజుల విరామమిచ్చి సీఎం నేతృత్వంలో ఢిల్లీకి అఖిలపక్షం**

**ఆ తర్వాతే బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సర్కారు**

హైదరాబాద్, మార్చి 6: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 12న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంతో మొదలవుతాయి. అయితే సమావేశాలు ఎప్పటిదాకా కొనసాగుతాయనేది 13న జరిగే అసెంబ్లీ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్ణయించనుంది. సచివాలయంలో గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు సమాచారం. తొలి రోజున గవర్నర్ ప్రసంగం ఉండగా.. ఆ తర్వాత రోజు ఆ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, సమాధానం ఉంటాయి. అనంతరం ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థలు.. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి.. చర్చించి ఆమోదిస్తారు.

తరువాయి 2వ పేజీలో...

# భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు!?

**ఐఎఫ్ఎస్ అధికారులకూ స్థానచలనం - పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు**

హైదరాబాద్, మార్చి 6 : రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. భారీ స్థాయిలో అఖిల భారత సర్వీసుల అధికారులకు స్థానభ్రంశం కలగనుంది. 'ఓ ఎస్పీ పోస్టింగ్ రాగానే దుకాణం మొదలుపెట్టారు. మరో ఐపీఎస్ శిక్షణ పూర్తి కాగానే యూనిఫాం వేసుకుని పంచాయితీలు ప్రారంభించారు. ఎస్పీలు, కలెక్టర్లు ఏసీ గదులు వదిలి జనంలోకి రావడం లేదు. ఉన్నతాధికారులు మారాలి. జనంలోకి వెళ్లాలి. పనితీరు మార్చుకోవాలి' అని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అఖిల భారత సర్వీసుల అధికారులను పెద్ద ఎత్తున బదిలీ చేసేందుకు సర్కారు సన్నద్ధమవుతోంది. ఐఏఎస్, ఐపీఎసతో పాటు ఐఎఫఎస్ అధికారులనూ బదిలీ చేయనున్నట్లు సమాచారం. అధికారుల పనితీరు ఆధారంగా బదిలీలు, పోస్టింగ్‌లు ఉంటాయని తెలుస్తోంది. బదిలీల దస్త్రం ముఖ్యమంత్రికి వద్దకు చేరినట్లు సమాచారం.

**పోలీస్ శాఖలో అనూహ్య మార్పులు?**




పోలీస్ ఉన్నతాధికారుల పనితీరు ఆధారంగా బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారుల పనితీరుపై నిఘా వర్గాల నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి అందిన సమాచారం ప్రకారం అనూహ్య మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇద్దరు కమిషనర్లు, పలు జిల్లాల ఎస్పీలు, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌లోని పలువురు డీసీపీలను బదిలీ చేయనున్నారని తెలుస్తోంది. జిల్లాలు, కమిషనరేట్లలో పనిచేస్తున్న పలువురు ఐపీఎస్ అధికారులు ఠంఛన్‌గా ఆఫీసు సమయానికి వచ్చి సాయంత్రం 6 గంటలకల్లా ఇళ్లకు చేరుతున్నారని సీఎంకు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. కొందరు పోలీసు అధికారులు రాత్రి వరకు కార్యాలయాలు, క్షేత్రస్థాయిలో ఉండి శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుండగా.. మరికొందరు విధులు ముగించామా? లేదా? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇద్దరు కమిషనర్ల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, కింది స్థాయి పర్యవేక్షణ కరవైందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఒక కమిషనర్ అయితే కార్యాలయానికే పరిమితమయ్యారని, కమిషనరేట్ పరిధిలో తిరగడమే మానేశారని.. ఈ సారి ఆయనపై వేటు తప్పదని పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక జిల్లాల ఎస్పీల్లో కొందరి పనితీరు బాగా లేదని, కొందరు డీసీపీలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని తెలిసింది. ఆరోపణలున్న అధికారులపై వేటు తప్పదని సమాచారం. అయితే సీనియర్ ఐపీఎస్‌ల బదిలీలు ఎక్కువగా ఉండే అవకాశాలు కనిపించడం లేదు.

### టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ

# ట్రస్టు బోర్డు

మొదటి పేజీ తరువాయి...

**ఎస్సీ వర్గీకరణపై ముసాయిదా బిల్లు**

"ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయి. సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కొన్ని గంటల్లోనే.. దానిని తమ ఇందిరమ్మ ప్రభుత్వం తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్న మాట ప్రకారం.. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేశారు. ఆయన ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించింది. కమిషన్ సిఫారసులను పునఃపరిశీలన చేయాలంటూ వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించాలంటూ మళ్లీ షమీమ్ అక్తర్ కమిషన్‌కు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండడానికి, మొక్కుబడిగా చేశారన్న ఇబ్బంది రాకుండా ఉండడానికి మళ్లీ కమిషన్‌కు అప్పగించాం. వీటిని పరిశీలించిన కమిషన్.. ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ముసాయిదా బిల్లును రూపొందించాం" అని పొంగులేటి వివరించారు. దీనిని రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, చట్ట రూపంలో తీసుకురావాలని క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కుల గణన సర్వే, బలహీన వర్గాల సంఘాలు, మేధావుల సలహాలపై క్యాబినెట్‌లో చర్చించామని, ఈ వివరాలతో రాబోయే శాసన సభ సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. గత శాసన సభలో (2017) 37 శాతంతో పెట్టినబిల్లును వాపసు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

**'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)' ఏర్పాటు**

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ 'ఫ్యూచర్ సిటీ'గా ప్రకటించడం జరిగిందని, ఈ ప్రాంతంలోని ఏడు మండలాలు, 56 గ్రామాలను కలిపి 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)'గా ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. నాగార్జున సాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యలో ఉన్న దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ 56 గ్రామాలతో పాటు ఇదివరకు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఎఫ్‌సీడీఏకు బదిలీ చేయడం జరిగింది. దీనికి 90 పోస్టులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదించింది. హెచ్‌ఎండీఏ పరిధిని రీజినల్ రింగు రోడ్డు దాటి 2 కిలోమీటర్ల బఫర్ జోన్ వరకు విస్తరించడం జరిగింది. అంటే... 11 జిల్లాలు, 104 మండలాలు, 1,355 గ్రామ పంచాయతీలు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉంటాయి. మరో 332 రెవెన్యూ గ్రామాలు హెచ్‌ఎండీఏ పరిధిలోకి రాబోతున్నాయి" అని వివరించారు.

**మహిళా గ్రూపుల్లో సభ్యుల అర్హత వయసు పెంపు**

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న చిత్తశుద్ధితో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద 'ఇందిరా మహిళా శక్తి పాలసీ-2025'ని క్యాబినెట్ ఆమోదించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి భద్రత, సహాయాన్ని అందించారో అదే మాదిరిగా ఇప్పుడు వారి అభివృద్ధి కోసం పాలసీని తెస్తున్నామన్నారు. "గతంలో గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలను సెర్ప్ కింద, పట్టణ ప్రాంత మహిళా సంఘాలను మెప్మా కింద పెట్టారు. ఇకపై రాష్ట్రంలో ఈ మహిళా సంఘాలన్నీ ఒకే గొడుగు కింద ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి గ్రూపుల్లో గతంలో 60 ఏళ్లకే సభ్యులకు రిటైర్మెంట్ ఉండేది. దీనిని 65 సంవత్సరాలకు పొడిగించాం. గతంలో 18 ఏళ్లు నిండినవారికే సభ్యులుగా చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు దీనిని 15 ఏళ్లకు కుదించాం. అంటే... 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మధ్య వయసువారు మహిళా శక్తి గ్రూపుల్లో సభ్యులుగా ఉండొచ్చు" అని వివరించారు.

**లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష భేటీ**

"కేంద్ర ప్రభుత్వం దురాలోచనతో లోక్‌సభ నియోజక వర్గాలను పునర్విభజన చేయాలని అనుకుంటోంది. ఉత్తరం, దక్షిణం అనే భావనతో దక్షిణాదికి నష్టం చేయాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆలోచనపై చర్చించాలని, పునర్విభజనను పక్కాగా చేపట్టాలన్న డిమాండ్‌తో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించాం. ఉత్తరాదికి లాభం చేకూరకుండా, దక్షిణాదికి నష్టం జరగకుండా చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించాం" అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉత్తరాదికి పెంచే దామాషా పద్ధతిలోనే దక్షిణాదికి కూడా సీట్లు పెంచాలంటూ డిమాండ్ చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

**క్యాబినెట్‌లో తీసుకున్న ఇతర నిర్ణయాలు..**

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు మాదిరిగానే యాదగిరిగుట్ట నర్సింహస్వామి ఆలయానికి ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అందుకు వీలుగా తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్- 1987ను సవరించాలని నిర్ణయించాం.

గడిచిన పదేళ్లలో తెలంగాణ పర్యాటక రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. రాష్ట్రంలో అనేక టూరిస్టు స్పాట్‌లు ఉన్నా, ఒక పాలసీ లేకపోవడం వల్ల నష్టం జరిగింది. తెలంగాణకు కూడా ఒక టూరిజం పాలసీ ఉండాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు 'తెలంగాణ టూరిజం పాలసీ-2025-30'ను ఆమోదించడం జరిగింది. రాష్ట్రంలోని 27 టూరిజం స్పాట్‌లను ప్రత్యేక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. రాబోయే ఐదేళ్లలో దీనివల్ల రూ.15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులు వచ్చేలా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

మేలో జరిగే 'మిస్ వరల్డ్' పోటీలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల నుంచి వచ్చే అతిథులకు లోటు జరగకుండా చూడాలని నిర్ణయించడం జరిగింది. రెవెన్యూ శాఖకు సంబంధించి 10,954 రెవెన్యూ గ్రామాలకు నాథుడు లేరు. గడిచిన పదేళ్లలో ప్రజలు ఇబ్బందిపడ్డారు. సీఎం, మంత్రులు చెప్పిన మాట ప్రకారం.. వీటికి గ్రామపాలన అధికారులను నియమించాలని నిర్ణయించడం జరిగింది. గతంలో రద్దు చేసిన వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థలోని అర్హులైన వారిని ఈ పోస్టుల్లో నియమించాలని నిర్ణయించడం జరిగింది.

శంషాబాద్ మండలంలో 100 పడకల ఈఎసఐ ఆస్పత్రి నిర్మాణానికి 5.15 ఎకరాలు కేటాయించడం జరిగింది.

పారాలింపిక్స్-2024 కాంస్య పతక విజేత దీప్తి జీవాంజికి ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం.

కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలను గత ప్రభుత్వంలో మొక్కుబడిగా ఏర్పాటు చేశారు. వాటికి పోస్టులను కేటాయించలేదు. అందుకే, వాటికి 361 పోస్టులను మంజూరు చేయాలని నిర్ణయం. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని గురుకుల పాఠశాలలకు 330 రెగ్యులర్, 165 ఔట్‌సోర్సింగ్.. మొత్తం 495 పోస్టులకు ఆమోదం.

## 'లెన్స్‌కార్ట్'తో తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం

మొదటి పేజీ తరువాయి...ఏర్పాటు చేయనున్న లెన్స్‌కార్ట్ విజన్ ఫ్యాక్టరీ నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమ ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం, లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య గతేడాది డిసెంబర్ 8న ఒప్పందం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. లెన్స్‌కార్ట్‌కు రాజస్థాన్‌లో ఇప్పటికే ఓ తయారీ యూనిట్ ఉందని, రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్లాంట్ ప్రపంచంలోనే అతి పెద్దదని తెలిపారు. లెన్స్‌కార్ట్ పరిశ్రమ రాష్ట్రానికి తలమానికం కానుందని అన్నారు. రూ.1500 కోట్లతో ఏర్పాటు చేయబోయే ప్లాంట్ ద్వారా సుమారు 2వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పరిశ్రమలో ఉద్యోగ కల్పనలో స్థానికులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని లెన్స్‌కార్ట్ యాజమాన్యానికి సూచన చేశామని తెలిపారు. రెండేళ్లలో ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని, నాలుగేళ్లలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలవుతాయని చెప్పారు. ఈ పరిశ్రమలో తయారయ్యే ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతాయని మంత్రి తెలిపారు. దీంతో తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. ఇక, ప్రపంచ స్థాయి పరిశ్రమలకు రంగారెడ్డి జిల్లా నిలయంగా మారుతోందని ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, లెన్స్‌కార్ట్ ప్రతినిధులు చౌదరి, సుమిత్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారిలక్ష్మారెడ్డితదితరులు పాల్గొన్నారు. కాగా, తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న మహేశ్వరం డీసీపీ కార్యాలయ భవననిర్మాణానికి మంత్రిశ్రీధర్‌బాబు గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా అన్నారు.

## ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చేది బీజేపీనే

మొదటి పేజీ తరువాయి...

సూర్యనారాయణగుప్తాతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టమైందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో తాము మరికొంత కష్టపడి ఉంటే మరిన్ని ఎంపీ సీట్లు వచ్చేవని చెప్పారు. ప్రధాని మోదీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరతాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ప్రజల ఆశలపై నీళ్లు చల్లాయని విమర్శించారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం అభినందనీయమన్నారు. 37 శాతం మంది బీజేపీకి మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల పనికిరాని మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అవకాశవాదంతో ఒకరితో ఒకరు కలిసిన చరిత్ర ఆ పార్టీలదని మండిపడ్డారు. తమకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని కాంగ్రెస్ ఆరోపిస్తే అది ప్రజలను అవమానించినట్లేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము ఓడిపోయిన ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడమే ప్రస్తుత ఎజెండా అని కిషన్‌రెడ్డి ప్రకటించారు.

బీజేపీ ఎమ్మెల్సీలకు మోదీ అభినందన..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి అద్వితీయ మద్దతు ఇచ్చి ఆశీర్వదించారని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్య కష్టపడి పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలను చూసి గర్వపడుతున్నానని మోదీ పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా గెలిచిన మల్క కొమురయ్య, అంజిరెడ్డిలను అభినందించారు.

**రేపు బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ రాక**

బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ శనివారం హైదరాబాద్ రానున్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంపై ఆయన సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడిపై త్వరలో ప్రకటన వెలువడవచ్చని ప్రచారం జరుగుతోంది. దీంతో, బన్సల్ కొంతమంది సీనియర్ నాయకుల అభిప్రాయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ముప్పు ముంగిట శ్రీశైలం!

మొదటి పేజీ తరువాయి...

డ్యామ్ దిగువన 4, 9, 10 నంబర్ల గేట్ల వద్ద ఏర్పడిన గుంతల లోతును అధ్యయనం చేసి, దాని ఆధారంగా మరమ్మతులను నిర్వహించాలి.

16, 17వ బ్లాకుల వద్ద ఏర్పాటు చేసిన రివర్ స్లూయిసల నుంచి లీకేజీని అరికట్టడానికి అత్యంత ప్రాధాన్యతతో మరమ్మతులు చేయాలి.

డ్యామ్ ఫౌండేషన్ గ్యాలరీలో ఆందోళనకర రీతిలో సీపేజీ జరుగుతోంది. డ్యామ్ బ్లాకులను 4-5 భాగాలుగా విభజించి సీపేజీని అంచనా వేయాలి. సీపేజీ అధికంగా ఉన్న బ్లాకులకి కర్టెన్ గ్రౌటింగ్ చేయాలి.

డ్రైయిన్ రంధ్రాల నుంచి పూడిక తొలగించి సీపేజీ నీళ్లు బయటకి వెళ్లే ఏర్పాట్లు చేయాలి. పూడిక తొలగింపు సాధ్యం కాని పక్షంలో అత్యంత జాగ్రత్తగా కొత్త రంధ్రాలు వేయాలి. భూకంపాల ముప్పు, ప్రాజెక్టుకు వచ్చే వరదపై మళ్లీ అధ్యయనాలు చేపట్టాలి.

**మే చివరికి మరమ్మతులు పూర్తవ్వాలి**

**ఏపీ సర్కార్‌కు డెడ్‌లైన్ విధించిన ఎన్‌డీఎస్‌ఏ**

శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతు పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) చైర్మన్ అనిల్ జైన్ ఆదేశించారు. స్పిల్‌వేకు దిగువన ఏర్పడిన భారీ గొయ్యితో డ్యామ్ భద్రతకే పెను ప్రమాదం పొంచి ఉందంటూ ఏడాది కిందటే నిపుణుల బృందం నివేదిక ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. 120 మీటర్ల లోతైన భారీ గొయ్యిని తక్షణమే పూడ్చాలని సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతు పనులు, ప్లంజ్‌పూల్‌తో పొంచి ఉన్న ప్రమాదంపై తెలంగాణ ఈఎన్‌సీ(జనరల్) అనిల్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ నుంచి ఎన్‌డీఎసఏ చైర్మన్ అనిల్‌జైన్ వర్చువల్ విధానంలో గురువారం సమీక్ష జరిపారు. ఇందులో ఏపీ నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, శ్రీశైలం చీఫ్ ఇంజనీర్ కబీర్‌బాషా, ఎస్ఈ మోహన్, తెలంగాణ ఈఎన్‌సీ అనిల్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు ఎవరి పరిధిలో ఉందని అనిల్‌జైన్ ప్రశ్నించగా.. ఇప్పటిదాకా స్పష్టత లేదని, నిర్వహణను మాత్రం తామే చూస్తున్నామని ఏపీ బదులిచ్చింది. నిర్వహణ చూసే వారే యజమానులని పేర్కొన్న అనిల్‌జైన్.. శ్రీశైలం ప్రాజెక్టు యజమానిగా శ్రీశైలం సీఈ, నాగార్జునసాగర్ యజమానిగా నల్లగొండ సీఈ ఉంటారని స్పష్టం చేశారు. ఆయా రిజర్వాయర్లను రక్షించుకోవడం, మరమ్మతులు చేయించడం ఓనర్ల బాధ్యత అని, విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2009లో వచ్చిన వరదలతో రిజర్వాయర్ దిగువ భాగంలో భారీ గుంత ఏర్పడిందని, ప్రెజర్ సెల్స్ పనిచేయడం లేదని, డ్రెయినేజీ రంధ్రాలు మూసుకుపోయాయని తెలంగాణ ఈఎన్‌సీ అనిల్‌కుమార్ గుర్తు చేశారు. ప్లంజ్ పూల్‌ను వెంటనే కాంక్రీట్ దిమ్మెలతో నింపాలని కోరారు. అయితే, ఎన్‌డీఎసఏ నివేదిక ప్రకారం అధ్యయనం చేసి, సిఫారసు చేయడానికి వీలుగా కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రానికి(సీడబ్ల్యూపీఆర్ఎసకు) బాధ్యతలు అప్పగించామని ఏపీ వివరణ ఇచ్చింది. వానాకాలంలోపు పూర్తి చేసేందుకు వీలుగా ఇప్పటి నుంచే మరమ్మతులు ప్రారంభించాలని, మే ఆఖరులోగా పూర్తి చేయాలని అనిల్‌జైన్ సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. జరిగే నష్టానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాగా, ప్రాజెక్టు వద్ద ప్లంజ్‌పూల్‌ను పూడ్చేందుకు శుక్రవారం నుంచే రంగంలోకి దిగాలని ఏపీ జలవనరుల శాఖ నిర్ణయించింది. గొయ్యి పూడ్చివేతకు వినియోగించిన టెక్నాలజీపై మేధోమధనం చేపట్టనున్నట్లు తెలిసింది.

## కార్మికుల ఆచూకీ కోసం క్యాండీవర్ శునకాలు!

మొదటి పేజీ తరువాయి...

ఐదు ప్రదేశాల్లో మెత్తని భాగాలు ఉన్నట్లు జీపీఆర్ గుర్తించిన ప్రదేశాల్లో మట్టిని తొలగించడంతో పాటు టన్నెల్ బోరింగ్ మిషన్ విడి భాగాలను తరలించే పని చేపట్టారు. ఈ క్రమంలో అధికారులు గురువారం కేరళ నుంచి క్యాండీవర్ శునకాలను రప్పించారు. ఎయిర్‌ఫోర్సు హెలికాప్టర్లలో తీసుకొచ్చిన రెండు శునకాలను టన్నెల్ లోపలికి తీసుకెళ్లారు. భూమికి ఐదడుగుల లోపల మానవ, జంతు సంబంధ అవశేషాలు ఉంటే ఈ శునకాలు పసిగడతాయి. మరోవైపు కన్వేయర్ బెల్టు పునరుద్ధరణకు ఇంజనీరింగ్ నిపుణులు నిర్విరామంగా శ్రమిస్తున్నారు. కన్వేయర్ బెల్టు పని చేస్తే మట్టిని వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుంది. సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సెక్రటరీ కర్నల్ కీర్తి ప్రతాపసింగ్ స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

## 12 నుంచి బడ్జెట్ సమావేశాలు!

మొదటి పేజీ తరువాయి...

బీసీ రిజర్వేషన్‌ను పెంచుకునేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించనున్నారు. అనంతరం సభకు ఒకటి, రెండు రోజులు విరామం ఇచ్చి.. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అఖిలపక్షం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధానిని కలిసి అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ఇవ్వనుంది. సమావేశాలు పునఃప్రారంభమయ్యాక రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. ఈ నెలఖరులోగా ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం లభించనుంది.

**బిల్లులు, ఇతర అంశాలపై సుదీర్ఘ చర్చ**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశల్లో కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ అంశాలపైన సుదీర్ఘంగా క్యాబినెట్లో చర్చ జరిగింది. అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులును కూడా పిలిపించుకుని మాట్లాడారు. అసెంబ్లీ నిర్వహణపైన ఆయనకు సూచనలిచ్చారు.

కీలకమైన బిల్లులు, కులగుణన సర్వేలతో పాటుగా 50 అంశాలపైన సుదీర్ఘంగా మంత్రివర్గం చర్చించి నిర్ణయాలు తీసుకుంది. కాగా, భేటీ ముగిసిన తర్వాత అధికారులను బయటికి పంపేసిన మంత్రులు..రాజకీయ, ఇతర అంశాలపైనా చర్చించుకున్నట్లు సమాచారం. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓటమిపైనా విశ్లేషణ చేసినట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తరహాలోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందని, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఓట్లను చీల్చారన్న అవగాహనకు వచ్చినట్లు సమాచారం.





## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శుక్రవారం, మార్చి 7, 2025




## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల మార్చ్ 06( ప్రజాకలం జిల్లా ప్రతినిధి): గురువారం రోజున జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈ రోజు ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు మరియు అదనపు కలెక్టర్ బి.ఎస్ లత కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన చల్మెడ





మేడిపల్లి మార్చి 6 (ప్రజా కలం ప్రతినిధి) వేడిపల్లి మండలం పోరుమళ్ళ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణ గౌడ్ కూతురి వివాహ వేడుకకు గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సీనియర్ నాయకులు భుంరెడ్డి, రత్నాకర్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, రాజేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి,అజిత్రావు,మకిలి దాసు, రాజేందర్ ,సురేష్, అహ్మద్,కృష్ణ, అజీమ్, సాయి, జలంధర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## కోరుట్ల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

**- పరిష్కారించాలని ఆర్డివో కు వినతి**

**- ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి మార్చి06 (ప్రజా కలం మహమ్మద్ అజీమ్) కోరుట్ల ప్రజల అకాంక్షలు నేరవేర్చడంలో పాలకులు పరిపూర్ణత ప్రదర్శించాలని సమస్యల పరిష్కారం లో జాప్యం చేయకుండా తగు సమయంలో న్యాయం చేయాలని కోరతూ కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ నేత, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆర్డీవో ను కోరారు. గురువారం కోరుట్ల లో ఆర్డీవో ను కలిసిన సందర్భంగా పలు అంశాలపై వినతి సమర్పించిన నాయకులు అర్హత కలిగిన నిరుపేదలకు ఇండ్ల సౌకర్యం కల్పించాలని, చెరువులు, కుంటలు కాపాడాలని కబ్జా స్థలాలు పరిరక్షించేందుకు కృషి చేయాలని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, నాయకులు ఇట్యాల రాజేందర్, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకలం ఎఫెక్ట్

## నాగారం చెరువుకు ఎల్లంపల్లి నీరు

రుద్రంగి, మార్చి 06,(ప్రజాకలం ప్రతినిధి)

వేసవి కాలం ఆరంభంలోనే భూగర్భ జలాలు అడుగంటి పంట పోలాలు ఎండిపోగా ఓ రైతు తన ఎండిన వరి పైరును పశువులకు మేతగా మారడంతో గత రెండు రోజుల క్రితం 'అడుగంటుతున్న గర్భ జలాలు.. నాగారం చెరువును ఎల్లంంపల్లి నీటి ద్వారా నాగారం చెరువు నింపాలని రైతుల వేడుకోలు' అనే కథనం ప్రజాకలం దినపత్రికలో వెలువడగా స్పందించిన ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో గురువారం ఎల్లంపల్లి కాలువ ద్వారా నాగారం చెరువుకు నీటిని విడుదల చేసారు. దీంతో రైతులు, కాంగ్రెస్ నాయకులు ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.



## పసుపు రైతు మద్దతు ధరను

# ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

**- మార్కెట్ యార్డర్ సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



మెట్ పల్లి: ప్రతినిధి మార్చి06 (ప్రజా కలం మహమ్మద్ అజీమ్) పసుపు రైతుల మద్దతు ధర సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం మెట్ పెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన పసుపు ధాన్యాన్ని పరిశీలించారు. పసుపులో పలు రకాల ధాన్యం గురించి వ్యవసాయ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పసుపు ధాన్యం కొనుగోలు ఎలా చేస్తున్నారని, ఎక్కడి ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడారు ఎన్ని ఎకరాలలో పంట వేశారని, ఎంత పంట వచ్చిదని, పసుపు క్వింటాల్ కు మద్దతు ధర ఎలా వుందని, లాభ, నష్టాలకు సంబంధించిన అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ రకంగా పసుపు కొనుగోలు చేస్తున్నారనేది యాక్షన్ ప్లాన్ వేలం ద్వారా స్వయంగా కలెక్టర్ ప్రత్యక్షంగా చూశారు. లైసెన్స్ దళారులు కమీషన్ ఏజెంట్ ఏ రకంగా పసుపు కొనుగోలు చేస్తున్నారనేది తెలుసుకున్నారు. దళారుల నుండి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను స్వయంగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. పసుపులో 3 రకాలు ఉంటాయని అందులో ఒకటి కాడి, రెండవది గోల, మూడవది చూర, అని అధికారులు కలెక్టర్ తెలిపారు. ఇందులో మొదటిది కాడి మంచి రకం పసుపు క్వింటాలుకు మద్దతు ధర 8-10 వేలు, రెండవది గోల మంచి రకం పసుపు క్వింటాల్ కు 7-8 వేలు,మూడవది చూర మంచి రకం పసుపుకు 6-7 వేలు మద్దతు ధర ఉందని అధికారులు కలెక్టర్ తెలిపారు. అలాగే పసుపు కొనుగోలు చేసిన తర్వాత ఎక్కడికి ఎక్స్పోర్ట్ చేస్తున్నారని ఆరా తీయగా మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు ఎగుమతి అవుతుందని అధికారులు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం రైతులు మంచి పసుపు తీసుకువస్తున్నారని అధికారులు వెల్లడించారు. ఉడకని పసుపు ఉండటం వల్ల ధర తక్కువగా పలుకుతుందని, కారణం రైతులకు సరియైన పరికరాలు లేక పోవడం వల్ల ధర కూడా తక్కువగా వస్తుంది అని అధికారులు కలెక్టర్ తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆఫీసు లో పసుపు అమ్మకాలు ఆన్లైన్ ద్వారా మాత్రమే చేయాలని ఎలా చేస్తున్నారు స్వయంగా పరిశీలించారు. అనంతరం మెట్ పెల్లి మున్సిపల్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులు ప్రాసెస్ చేయబడ్డవి ఎన్ని ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు వాటిపైన కలెక్టర్ సమీక్షించారు. అలాగే పట్టణంలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. అంతకుముందు టౌన్ ప్లానింగ్ ఆఫీస్ ని సందర్శించిఎల్ ఆర్ఎస్ లాగిన్ స్వయంగా చేక్ చేస్తారు. కలెక్టర్ వెంట, జిల్లా మార్కెటింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఖాళీ ఇండ్లను అర్హులకు కేటాయించాలి

**- యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషనన్ డిమాండ్**



మెట్ పల్లి: (కోరుట్ల)ప్రతినిధి మార్చి06 (ప్రజా కలం మొహమ్మద్ అజీమ్) పట్టణంలోని అర్బన్ కాలనీ, యాసీన్ గుట్ట, మాదాపూర్ కాలనీ, అల్లామియా గుట్ట ప్రాంతాల్లో నిర్మించబడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అనేక గృహాలు ఇప్పటికీ ఖాళీగా ఉండటంతో అర్హులైన నిరుపేదలకు వాటిని తక్షణమే కేటాయించాలని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ గురువారం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ కోరుట్ల ఆర్డీఓ దివాకర్ రెడ్డి ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న కొంత మందికి మరోసారి గృహాలు కేటాయించబడ్డాయన్నారు. మరికొందరికి అయితే రెండు ఇండ్లు మంజూరయ్యాయని, అసలు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు మాత్రం గృహానికి నోచుకోలేకపోవడం అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా జరుగుతున్న ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన అవసరం ఉందని ముజాహిద్ పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఇండ్లను సత్వరమే అర్హులైన పేద ప్రజలకు కేటాయించాలని, ఈ కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. అవసరమైతే తమ సంస్థ పూర్తిగా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సంస్థ ప్రతినిధులతో చర్చించేందుకు ముందుకు రావాలని ముజాహిద్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగిస్తామని, సమస్య పరిష్కారం కోసం మరిన్ని కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పేట భాస్కర్. ప్రజా సంఘాల అధ్యక్షుడు. సీపీఎం జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు. చెన్న విశ్వనాథం, జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ ఇలియాస్ ఖాన్,ఇట్యాల రాజేందర్ గంగాపుత్ర సంఘం నాయకుడు. సోషల్ ఆక్టివిస్ట్ అబ్దుల్ రహీం, అబ్దుల్ బారి. ముజఫర్ మొహియుద్దీన్ హైదర్. తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యం లో ఉచిత వైద్య పరీక్షలు..



గోదావరిఖని, మార్చి 06: (ప్రజాకలం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు 2025ను పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా-1లోని సేవా సమితి సభ్యులు, శిక్షకులకు గురువారం ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ సూచన మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ద్వారా వైద్య పరిక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి వైద్య పరిక్షలు సాదారణ జబ్బులు, రక్త నమూనా పరీక్షలు, గర్భాకోశ వ్యాధులు, మధుమేహం, బీపీ యొక్క లక్షణాలు, దుష్ప్రభావాల నివారణ చర్యల గురించి వైద్య పరిక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్ తెలియజేస్తూ సాదారణ జబ్బులు, బి.పి, మధుమేహం ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వాడుతూ నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మధుమేహం వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయి. మధుమేహ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. సాదారణ, దీర్ఘకాలిక సమస్యల గురించి వివరించడం జరిగింది. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా మధుమేహ వ్యాధిని నివారించవచ్చు అని నివారణ-నియంత్రణ కు సంబందించిన వివిధ మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్స్, సినురి, విష్ణుమూర్తి, సాహితి, స్టాఫ్ నర్స్ లు ప్రమీల,అనురాధ, తెరిస్సా, ప్రతిభ, ఇంకా చెకప్ కోసం వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సస్పెన్షన్

**- ఎంపీడీవో రామకృష్ణ కు ఇంచార్జి బాధ్యతలు**



మెట్ పల్లి:(కోరుట్ల) మార్చి 06 (ప్రజా కలం మొహమ్మద్ అజీమ్) కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సస్పెన్షన్ కు గురయ్యారు. కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణకు కోరుట్ల ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత కమిషనర్ బట్టు తిరుపతి సస్పెండ్ చేస్తూ కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణకు ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు చేశారు.

## ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

జగిత్యాల క్రైమ్, మార్చ్ 06 (ప్రజాకలం ప్రతినిధి) : పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు ఎట్టెం రవి వయస్సు 22 సంవత్సరాలు అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వేదించగా, మనస్తాపానికి గురైన సదురు బాలిక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ ఘటనలో నిందితుడిపై పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్ఐ శ్వేత కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి నీలిమ ఈ రోజున నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 3000/- జరిమాన విదిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకో లేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, సి.ఎం.ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్ మరియు సి.ఎం.ఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



జగిత్యాల క్రైమ్, మార్చ్ 06 (ప్రజాకలం ప్రతినిధి) : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( మార్చి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

మేడిపల్లి మార్చి 6(ప్రజా కలం ప్రతినిధి)

మేడిపల్లి, భీమారం మండల పరిధిలో పలు గ్రామాల్లో నూతన సిసి రోడ్డు సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి, 1 కోటి 82 లక్షల ఈజీఎస్ నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని మేడిపల్లి మండలనికి 77 లక్షలు, భీమారం మండలానికి 1 కోటి 23 లక్షలు విధులు మంజూరి అయ్యాయి..కాగ నిధులు విడుదలకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు స్థానిక మండల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు

## కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**- ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి**

జగిత్యాల క్రైమ్, మార్చ్ 06 (ప్రజాకలం ప్రతినిధి) : కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఎస్పీ వెంట ఎస్.ఐ సందీప్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



ప్రజాకలం

శుక్రవారం, మార్చి 7, 2025

# ఆగని మల్టీ మార్కెటింగ్ మోసాలు

పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ! తక్కువ టైమ్‌లో.. ఎక్కువ ఆదాయం! ఇంట్లో నుంచే.. బీరువాల నిండా సంపాదించండి! ఇలాంటి ప్రకటనలతో.. ముందూ వెనకా ఆలోచించకుండా.. అత్యాశకు పోయి ఎంతో మంది భారీగా నష్టపోతున్నారు. నెట్‌వర్కింగ్ పేరుతో కొందరు కేటుగాళ్లు నట్టేట ముంచేస్తున్నారు. బిజినెస్, ప్రొడక్ట్, మార్కెటింగ్ అంటూ తెలివిగా మోసం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో.. ఈ తరహా మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు పెరిగిపోయాయ్. ఇప్పటికైనా మేలుకోని.. తేరుకోకపోతే.. భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు. తక్కువ టైంలో ఎక్కువ లాభాలు ఆర్జించొచ్చు. ఎంతమంది ఏజెంట్లని చేర్పిస్తే అన్ని రివార్డులు, పాయింట్లు, రిఫర్ చేస్తే బోనస్‌లు వస్తాయని ఆశ చూపే దందాలు ఈ మధ్యకాలంలో ఎక్కువైపోయాయ్. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ఈ దేశంలో మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు మళ్లీ పెరుగుతున్నాయ్. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, హెర్బల్ ప్రొడక్ట్స్, హెల్త్ కేర్ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ, నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్, ఎలక్ట్రిక్ బైకుల అమ్మకాల పేరిట అడ్డంగా మోసం చేస్తున్నారు. పిరమిడ్ మోడల్ తరహా మోసాలు చేసే కేటుగాళ్లంతా.. ఇప్పుడిదే పనిలో ఉన్నారు. తమ దగ్గర ప్రొడక్టులు కొని మార్కెట్‌లో విక్రయిస్తే.. భారీ లాభాలు వస్తాయని చెప్పి.. జనం ఆశల్ని, అమాయకత్వాన్ని క్యాష్ చేసుకునే ఏజెంట్లు ఎందరో ఉన్నారు. వి-కెన్, ఆమ్‌వే, క్యూ నెట్, వెస్టీజ్, హెర్బల్ లైఫ్, సంకల్ప్ మార్ట్, ఆఐజి టెక్నాలజీస్, ఫ్రైడే అప్ కన్సల్టెన్సీస్.. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాంతాడంత ఉంటుంది. ఈ జాబితాలోనే ఇప్పుడు చేసింది ఏడీఎంఎస్ వ-బైక్స్.. ప్రతిసారీ కంపెనీ పేరు మారుతుంది. దాని బిజినెస్ మారుతుంది. అందులోని స్కీమ్ మారుతుంది కానీ.. స్కామ్ మాత్రం మారదు. అదే స్క్రిప్ట్, అదే సినిమా. అందులో క్యారెక్టర్స్ మారతాయి కానీ.. మోడల్ మారదు. లైఫ్‌లో సక్సెస్ అయ్యేందుకు.. దీనిని మించిన అవకాశం మరొకటి లేదు.. రాదు అని కథలు చెబుతారు. మిమ్మల్ని మోటివేట్ చేస్తారు. బ్రెయిన్ వాష్ చేస్తారు. వాళ్ల దారిలోకి తెచ్చుకుంటారు. మనల్ని మోసం చేయడమే కాదు.. మన చేత మరో నలుగురైదుగురిని మోసం చేయమని చెబుతారు. డబ్బుల మీదున్న ఆశతో.. ఎంతో మంది అమాయకులు ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల ఏజెంట్లు చెప్పింది విని మోసపోతున్నారు. వాళ్లు చెప్పినట్లుగా చేస్తూ.. మిగతా వాళ్లు కూడా నష్టపోయేందుకు కారకులవుతున్నారు. ఇలా.. వందల కోట్లలో వసూలు చేసి.. బోర్డు తిప్పేసిన కంపెనీల లిస్టు చాలానే ఉంది. ఈజీగా మనీ వస్తుందని ఆశపడితే.. తర్వాత నష్టపోవాల్సిందే మీరేనని మార్కెట్ నిపుణులు, పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోడల్‌లో.. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన స్కామే.. ఏడీఎంఎస్ ఈ-బైక్స్. బైక్‌ల పేరుతో వ్యాపారం మొదలుపెట్టిన కంపెనీ.. ఆ బైక్‌లు అమ్మకుండా.. చైన్ మార్కెటింగ్ వ్యాపారం చేస్తోంది. రిజిస్ట్రేషన్, మెంబర్‌షిప్, ఐడీ జనరేషన్ అని చెబుతూ.. జనాల నుంచి డబ్బులు వసూలు చేసి.. వారినే మార్కెటింగ్ ఏజెంట్లుగా మార్చేస్తోంది. జనం డబ్బుతో.. వాళ్లు వ్యాపారం చేస్తూ.. వేల కోట్లు వెనకేస్తున్నారు. కొద్దో గొప్ప డబ్బులకు ఆశపడి.. ఈ స్కీమ్‌లో ఏజెంట్లుగా చేరుతున్న వాళ్లెందరో ఉన్నారు. ఎప్పుడైతే.. సైబర్ మోసాలపై జనంలో అవగాహన పెరగడం మొదలైందో.. కేటుగాళ్లంతా ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌పై కన్నేశారు. చైన్ బిజినెస్ పేరుతో.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ద్వారా ప్రకటనలు గుప్పించి.. అమాయకులను మోసగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీములు నడిపే కేటుగాళ్లలో.. చాలా మంది మంది విదేశాల్లోనే ఉండి ఈ పిరమిడ్ రాకెట్ నడుపుతుంటారు. భారీ లభాలతో పాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట.. ఏజెంట్ల ద్వారా అమాయకులకు వల వేస్తున్నారు. ఈ మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలన్నీ.. స్టాలిన్ సినిమా తరహాలోనే ఉంటాయ్. నువ్వో ముగ్గురికి సాయం చెయ్.. ఆ ముగ్గురిని మరో ముగ్గురి చొప్పున సాయం చేయమని చెప్పండి లాగే ఉంటుంది వ్యవహారం. ఇలా చైన్ సిస్టమ్ ద్వారా డబ్బులు కట్టించుకోవడం, పెద్ద మొత్తంలో జమ అయ్యాక జెండా పీకేయడం ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నదే! ఇప్పుడు.. ఈ-బైక్స్ పేరుతో ఏడీఎంఎస్ చేస్తున్నది కూడా ఇదే దందా. కొన్ని కంపెనీలు తమ దగ్గర ప్రొడక్ట్స్ కొని.. మార్కెట్‌లో సేల్ చేసుకోమని చెబుతాయ్. ఇంకొన్ని.. కచ్చితంగా ప్రతి నెలా తమ ఉత్పత్తుల్ని కొనాల్సిందే అంటాయ్. తర్వాత.. మిగతా వాళ్లని కూడా చేర్పించమని చెబుతాయ్. కానీ.. ఏడీఎంస్ అలా కాదు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయ్. ఈ కంపెనీలు.. తమ డైట్ సప్లిమెంట్ల నుంచి క్లీనింగ్ ప్రొడక్ట్స్ వరకు ఏవైనా జనం భారీగా కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తాయ్. ఆ తర్వాత వీటిని సేల్ చేయడం ద్వారా ప్రజలు ఆదాయాన్ని సంపాదించే వీలుందని చెబుతాయి. నిజానికి ఇలాంటి కొన్ని స్కీమ్‌లలో భారీగా ఏజెంట్లను నియమించుకోవడం ద్వారా కంపెనీలు డబ్బులు సంపాదిస్తూ ఉంటాయ్. కింది స్థాయిలో జనం పెట్టే డబ్బు ద్వారానే.. పైస్థాయిలో ఉండేవారికి లాభాలు వస్తుంటాయ్. అయితే.. అతి తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెబితే.. కచ్చితంగా అది మోసమేనని గ్రహించాలి. లేకపోతే.. మిమ్మల్ని ఆ స్కామ్‌లోకి దించి.. మీ డబ్బులు కొల్లగొడతారు. అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. ఈ చైన్ మార్కెటింగ్‌లో.. ముందు చేరిన వారికే లాభాలు వస్తాయి. ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. అందువల్ల.. ఇలాంటి నెట్‌వర్క్‌ల్లో ఎవరూ చేరొద్దు. ఆ కంపెనీలు పెట్టే మీటింగ్‌లకు కూడా వెళ్లొద్దు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసపూరిత ప్రకటనలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు. పిరమిడ్ విధానంలో చేసే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్‌ల్లో.. మొదట జాయిన్ అయిన వారికే డబ్బులొస్తాయని చెబుతున్నారు. కొన్నాళ్ల తర్వాత.. చివరికి జాయిన్ అయినవారు పెద్ద ఎత్తున నష్టపోతారని హెచ్చరిస్తున్నారు. ఒకప్పుడు వారం స్కీములు, నెలవారీ లాటరీలు అంటూ మోసం చేసేవారు. మాయమాటలు చెప్పి డబ్బులు కట్టించుకునేవారు. తర్వాత.. పెద్ద మొత్తంలో జమవగానే ఆ సొమ్ముతో ఉడాయించేవారు. ఇప్పుడు.. రోజులు మారాయ్. టెక్నాలజీ పెరిగింది. అంతా హైలెవెల్ మార్కెటింగ్ మోసాల ట్రెండ్ నడుస్తోంది. తక్కువ పెట్టుబడి.. ఎక్కువ సంపాదన! కూర్చున్న చోటే.. కాసుల వర్షం! లాంటి ఏదో ఒక స్కీమ్ పేరుతో.. భారీ స్కామ్‌లకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. అందువల్ల.. మల్టీ లెవెల్ మార్కెటింగ్ బిజినెస్‌ల జోలికి వెళ్లొద్దని నిపుణులు సూచిస్తున్నారుఇలా నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఈ విధమైన స్కీమ్‌లకు వ్యతిరేకంగా ఎన్నో చట్టాలున్నాయ్. ప్రధానంగా.. సెమీ అర్బన్, రూరల్ ఏరియాల్లోని ప్రజల్ని ఆకర్షించి ఈ స్కీముల్లో జాయిన్ చేస్తున్నారు. హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌లో మీటింగ్స్ ఏర్పాటు చేసి.. వీటి గురించి చెబుతుంటారు. ఇలాంటి స్కీముల్లో ఎవరూ చేరొద్దు. ఒకవేళ మీ దగ్గరలో ఇలాంటి మీటింగులు జరిగితే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

## మధిర నియోజకవర్గం ముదిగొండ మండల కేంద్రంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన



మధిర మార్చి 6 (ప్రజా కలం ప్రతినిధి) మధిర నియోజకవర్గం ముదిగొండ లో శంకుస్థాపన మహోత్సవానికి విచ్చేసిన గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ ఇతర అధికారులు ముదిగొండ మండల కేంద్రంలో ముదిగొండ వల్లభి గ్రామాల మధ్య 28 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల రోడ్డు పనులకు మరియు డ్రైనేజీ, ఫుట్పాత్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



# ఖని న్యాయవాదుల విజయోత్సవ సంబరాలు..

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపు - స్వీట్లు పంచిన న్యాయవాదులు



గోదావరిఖని, మార్చి 06 : (ప్రజా కలం ప్రతినిధి)

ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చిన్మాయిల్ ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖనిలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ న్యాయవాదుల లీగల్ సెల్ సీత కారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని కోర్టు సముదాయంలో బిజెపి లీగల్ సెల్, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కోర్టు పోలీసులకు, కక్షిదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు గేటు ఆవరణలో బాణాసంచా పేల్చారు. అనంతరం న్యాయవాది సీతకారి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి చిన్మయిల్ ను భారీ మెజారిటీతో గెలిపించినందుకు అందరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పట్టభద్రులు టీచర్స్ మేధావులు అందరూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చక మన రాష్ట్రంలో ఇచ్చిన ఆరు హామీలు అరకొరగా నెరవేరుస్తూ, గత 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన వ్యవహార శైలి పట్టభద్రులకు, మేధావులకి నచ్చకపోవడంతో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నయిల ని అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించారని, మేధావి లోకమంతా కూడా ఈరోజు బిజెపి వైపు చూస్తుందని అన్నారు. ప్రపంచ దేశాలు మన భారత ప్రధాని భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీని విశ్వ గురువుగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలోనే పెద్దన్నయ్యగా పిలువబడుతున్న నరేంద్ర మోడీని ఆయన నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధికి పట్టం కడుతూ మేధావులందరూ బిజెపి పార్టీకి అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించారని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తోడ్పడుతూ వీరంతా ఒకే దేశం ఒకే ప్రజా ఒకే చట్టం కావాలని కోరుకుంటూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వరుసగా అంచలంచలుగా అన్ని రాష్ట్రాలు కైవసం చేసుకుంటూ వస్తున్న తరుణంలో కేవలం దేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు రాష్ట్రాల మినహా ఇతర కొన్ని రాష్ట్రాలు మొత్తం బిజెపికి పట్టం కడుతున్నాయని, దేశం మొత్తం కాషాయం మాయం కావాలని కోరుకుంటున్నారని న్యాయవాది చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బల్మూరి అమరేంద్రరావు జిల్లా బిజెపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిగ అంజయ్ కుమార్ ఇందు వాహిని జిల్లా అధ్యక్షులు రాకం శ్రీధర్ గోదావరిఖని బార్ సభ్యులు బిజెపి లీగల్ సెల్ బాధ్యులు ఆరే మధు ఎదారి సురేష్ ప్రవీణ్ కుమార్ సతీష్ రెడ్డి పాత అశోక్ మచ్చ రామస్వామి సుంచు తిరుపతి రామకృష్ణ వెంకటేష్ తిలక్ మహిళా న్యాయవాదులు ప్రసన్న అంజలి లావణ్య మానేశా సీనియర్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### - మున్సిపల్ కమిషనర్ మోహన్



మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 06(ప్రజా కలం మొహమ్మద్ అజీమ్) స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 లో భాగంగా పట్టణంలోని 2 వ వార్డ్ గాజులపేటలో ప్రజలకు తడి చెత్త, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 -25 ఫీడ్ బ్యాక్ ను చేయించారు. అనంతరం మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం జరిగిందని, టిఫిన్ సెంటర్ యజమానులు హోటల్ యజమానులు సాంబార్ ను చట్నీ ప్లాస్టిక్ లో కట్టించిన భారీ జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డులలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, మెప్మా టిఎంసి సోమిడీ శివ, అశోక్, వి నరేష్, ఆర్పీలు భయ్యా పద్మ, దాసరి లహరి ప్రజలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల నూతన వధూవరుల ను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్



ఎండపల్లి,ధర్మపురి మార్చి 06 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రం లోని పటేల్ గార్డెన్స్ లో జరిగిన దోనూర్ మాజీ ఎంపీటీసీ చిరుత సత్తవ్వ మల్లేశం గారి కుమారుడు నవీన్ మనీషల వివాహాది శుభకార్యం లో పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం ధర్మపురి మండలం ధమ్మన్నపేట గ్రామంలో జరుగు తున్న గొల్లపెల్లి తిరుపతి గౌడ్ మేనకొడలు వివాహ మహోత్సవం లో పాల్గొని నూతన వదువరుల ను ఆశీర్వదించి నూతన వస్త్రాల తో పాటు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు తదుపరి స్థానిక అమ్మ గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్జరీ విజయవంతం చేసిన

# వైద్య బృందానికి అభినందనలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి,మార్చి06:(ప్రజాకలం ప్రతినిధి) సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణీ,ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో ఈరోజు సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ,డాక్టర్ రామం,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని,ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్,డాక్టర్ సుస్మిత,సీనియర్ డాక్టర్లు,ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు,శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని,జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని,అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా

# ఆర్జీ-1 మహిళలకు ఆటల పోటీలు..




గోదావరిఖని, మార్చి 06: (ప్రజా కలం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో గురువారం జిఎం కాలనీ, గోదావరి కళా ప్రాంగణంలో ఆర్జీ-1 ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆధిక సంఖ్యలో మహిళలు ఏంతో ఉత్సాహంగా పోటా పోటిగా పాల్గొనడం జరిగింది. వివిధ రకాల ఆటల పోటీలు పిరమిడ్ విత్ గ్లాస్,బాల్ ఇన్ బాస్కెట్, లెమన్ ఇన్ స్పూన్, మ్యుజికల్ చెయిర్, సుదిలో దారం, త్రోబాల్, బాంబ్ ఇన్ దిసిటి ఆటలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి తేది 8-3-2025 ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవము న ఆర్.సి.ఓఎ క్లబ్ లో బహుమతుల ప్రధానోత్సవం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆర్జీ-1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా జాయింట్ సెక్రటరి బీనాసింగ్, సీనియర్ పిఓ లు హనుమంతరావు, శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేశ్, సేవా కో-ఆర్డినేటర్ తిరుపతి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగ అరెస్ట్

### - వివరాలు వెల్లడించిన పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ యాదవ్

### - రూ.2,25,000 నగదు - 149.34 గ్రాముల బంగారు ఆభరణాలు

### - ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు





పెద్దపల్లి,మార్చి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పగటిపూట తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తున్ని గురువారం కాల్వశ్రీరాంపూర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ కృష్ణ యాదవ్ వెల్లడించిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెడ్డిపల్లెకు చెందిన బోరిగం సంపత్ అలియాస్ సురేష్ అనే వ్యక్తి తల్లి మరణం,తండ్రి నిర్లక్ష్యం కారణంగా జల్సాలకు అలవాటుపడి సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో 2005 నుండి దొంగతనాలు చేయడం అలవాటు చేసుకున్నాడని, గోదావరిఖని, మంచిర్యాల,కరీంనగర్, హైదరాబాద్,వరంగల్, హన్మకొండ, మంథని, కొయ్యూరు, రామకృష్ణాపూర్, హసన్పర్తి, స్టేషన్ ఘన్పూర్ ప్రాంతాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు బోరిగం సంపత్ అలియాస్ సురేష్ దాదాపు 36 కేసుల్లో అరెస్ట్ అయినట్లు తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నాడని,మార్చి 2న పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం చిన్నరత్పల్లిలో మద్దెల శాంతమ్మ ఇంటికి తాళం వేసి ఇంట్లో ఎవరూ లేనిది గమనించి బీరువా తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలను దొంగిలించాడని తెలిపారు. పోలీసులు నిందితుడి కోసం గాలిస్తుండగా మార్చి 6న తారుపల్లి క్రాస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా పలు దొంగతనాలకు పాల్పడ్డ నేరస్తుడిగా గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. బోరిగం సంపత్ అలియాస్ సురేష్ నుండి రూ. 2,25,000 నగదు, 149.34 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు ఏసీపీ వెల్లడించారు. వీటి విలువ నగదు రూపంలో సుమారు 15,47,108 ఉంటుందని తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపచనున్నట్లు ఏసీపీ తెలిపారు.

### పోలీసుల కృషిని అభినందించిన ఏసీపీ కృష్ణ

ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,కాల్వశ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్,ఏ ఎస్సై తిరుపతి,సిబ్బంది అశోక్,లక్ష్మణ్,సుమన్, వినుస్తర్,రవీందర్,ప్రభాకర్, రమేష్,రాజు,రాజ్కుమార్,ఫింగర్ ప్రింట్ బృందం,సీడీఆర్ బృందాన్ని ఏసీపీ కృష్ణ అభినందించారు.

## టిఆర్ఎస్ (డి) పార్టీని ప్రజలు ఆదరించాలి

### - టిఆర్ఎస్(డి) జిల్లా అధ్యక్షుడిగా ఆనంద్ బాబు నియామకం




పెద్దపల్లి,మార్చి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నియామక పత్రం అందించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ (డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్(డి) పార్టీని బలోపేతం చేయడం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని అనుబంధ కమిటీలు,సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. విద్యార్థులు, యువకులు,మహిళలు కొత్తగా ఆవిర్భవించిన రాజకీయ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు దొంగహామీలు ఇచ్చి గద్దెనెక్కిందన్న ఆయన,హామీలు అమలు చేయలేక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. హామీల అమలు కోసం తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్,యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం ఇంచార్జి ఎదురు నర్సింగ్,జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మార్చి10 న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్షిప్ మేళా

### - ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్,కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి

పెద్దపల్లి,మార్చి06:(ప్రజాకలం ప్రతినిధి) జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటు ఐ.టి.ఐ ల నందు ఏ ట్రేడ్ లో అయిన ఐ.టి.ఐ పూర్తి చేసిన అభ్యర్థులకు మార్చి 10 న సోమవారం ఉదయం 09.30 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్,కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి మేళాకు తోషిబా,ఎల్ & టి,జాన్సన్ లిఫ్ట్స్ ఇండియా,టాటా ఏరోస్పేస్,వరుణ్ మోటార్స్,ఆదర్శ మోటార్స్.రాణే ఇంజిన్ వాల్వ్ ,ఐ.టీ.సి.టెక్నాలజీస్ హైదరాబాద్, కరీంనగర్ నుడి వివిధ కంపెనీలు వస్తున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు అప్రెంటీస్షిప్ వెబ్సైట్ https://www.apprenticeshipindia.gov.in నందు రిజిస్టర్ చేసుకుని సరియైన ధృవ పత్రాలతో ఎస్ ఎస్ సి, ఐ టి ఐ,బయోడేటా,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలు,ఇతర ధృవ పత్రాలతో పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లో హాజరు కావలని వివరాల కొరకు ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్.మల్లికార్జున స్వామి,అప్రెంటీస్షిప్ అడ్వైసర్ జి.శ్రీనివాస్ ఫోన్ నంబర్ 9989616132 ,ట్రైనింగ్ ఆఫీసర్,ఫోన్ నెం 9703113881 లను సంప్రదించగలరని కొరరు.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

### -అధ్యక్ష,కార్యదర్శులు గా నిశాంత్..మహేందర్

పెద్దపల్లి,మార్చి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం కమిటీని గురువారం పెద్దకాల్వల క్యాంపు లోని ఓ ఫంక్షన్



హాల్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా డి.నిశాంత్,ప్రధాన కార్యదర్శి గా మహేందర్,అసోసియేట్ అధ్యక్షులుగా కృష్ణ,ఉమాపతి రెడ్డి,ఉపాధ్యక్షలుగా శరత్, భాను ప్రసాద్,సాగర్ రావు, శ్రవణ్,నరేష్, మసీయొద్దీన్,జాయింట్ సెక్రటరీలుగా తిరుపతి,మౌనిక, అంజలి,సత్యనారాయణ రెడ్డి,సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజ్ కుమార్, కోశాధికారిగా మారుతి,ప్రచార కార్యదర్శిగా సోనియా,కల్చరల్ కార్యదర్శిగా లలిత, కార్యవర్గ సభ్యులుగా జుహిబ్,కిరణ్ కుమార్,రవి,సతీష్,టి.రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు గాను తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సందిలా బలరాం, అసోసియేట్ అధ్యక్షులు శ్రవణ్,టిఎన్జివో జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కి పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడే సదర్ శ్రీను సేవలు అమోఘం

### నిఘా నేత్రాలతో నేరాల కట్టడి

### దేవాలయా, మసీదులలో సీసీ కెమెరాల బిగింపు

### శ్రీను సేవలకు వర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

( నందిగామ మార్చ్ 06 ప్రజాకలం ప్రతినిధి)

ఇచ్చిన మాట చేసే సహాయం మనిషిని ఒక ఉన్నత స్థాయికి తీసుకువస్తాయి అనటానికి ఒక నిదర్శనం కేశామోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శీను) ఇచ్చిన మాటకి కట్టుబడి నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివ రామాంజనేయ ఆలయానికి మరియు మసీదులకు , కమ్యూనిటీ హాల్ కు గాను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సదర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని కాలనీలో తన స్వంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సీసీ కెమెరాల వల్ల భద్రతాప ప్రమాణాలు మెరుగుపడతాయని, దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మానవసేవయే మాధవ సేవగా ఎంచుకొని సమాజసేవలో పాలుపంచుకుంటున్న సదర్ శ్రీను సేవలను పోలీసులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు శ్రీను సేవలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేశమోని బాలు యాదవ్, మారుతి, బిస నర్సింగ్ రావు తదితరులున్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ - సైబర్ జాగృతి దివస్

### మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

పెద్దపల్లి,మార్చి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం సైబర్ జాగృతి దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రిప్టోకరెన్సీ, బిట్కాయిన్,మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో క్రిప్టోకరెన్సీ,బిట్కాయిన్,మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలు బాగా పెరిగాయని,వీటి బారిన పడి ప్రజలు భారీగా నష్టపోతున్నారని పోలీసులు తెలిపారు.

ప్రజలను చైతన్యపర చాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి విద్యార్థులకు సైబర్ నేరాల గురించి వివరించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల గురించి,మల్టీలెవెల్ మార్కెటింగ్,చైన్ లింక్ సిస్టం,బిట్కాయిన్, క్రిప్టోకరెన్సీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి



విద్యార్థులకు తెలియజేశారు. సైబర్ క్రైమ్ కు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా cybercrime.gov.in వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సెల్ఫోన్ వినియోగం వల్ల ఉపయోగాలు ఎంత ఉన్నాయో,అనర్థాలు కూడా అంతే ఉన్నాయని,సెల్ఫోన్ వినియోగంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ల వినియోగం పెరగడంతో సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది,ఐటీఐ కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట



పెద్దపల్లి,మార్చి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ అధికారులు గురువారం పొలం బాట పట్టారు. తాజాగా పెద్దపల్లి మండలం రఘువాపూర్ గ్రామంలో విద్యుత్ అధికారులు పర్యటించి రైతులతో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ టెక్నికల్ ఇంజనీర్ రవి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వారికి మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటే కలిగే లాభాలపై రైతులకు వివరించారు. ట్రాన్స్ఫార్మర్ పైన ఉన్న లూస్ లైన్ లను సరిచేసి,పోల్కూ పోల్ మధ్య వైర్లు తగలకుండా స్పేసర్స్ బిగించుట,ట్రాన్స్ఫార్మర్ ఎర్తింగ్ నవీనీకరించుటం జరిగిందని అధికారులు తెలిపారు. రైతులకు తడి చేతులతో స్టార్టర్ బాక్సులు ముట్టుకోకూడదని,ఐరన్ స్టార్టర్ బాక్సులు బదులు ప్లాస్టిక్ స్టార్టర్స్ ను పెట్టుకోవాలని తెలియజేసినట్లు వెల్లడించారు. విద్యుత్ లైన్ మెన్ కూ చెప్పకుండా ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎలాంటి మరమ్మతులు చెయ్యకూడదని రైతులకూ అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యల కోసం 1912 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేయాలని,తద్వారా సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యలను పరిష్కరిస్తామని డివిజనల్ టెక్నికల్ ఇంజనీర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ తిరుపతి,ఏడీఈ రాజ్ కుమార్,ఏఈ కోటేశ్వరరావు తోపాటు విద్యుత్ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి....!!


### నవాబుపేట్ కేజీబీవి పాఠశాలను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య.

వికారాబాద్ జిల్లా మార్చి 06(ప్రజాకలం ప్రతినిధి )

మండలంలోని కేజీబీవి పాఠశాలలో రెండు రోజుల క్రింద ఎలుకల కాటు గురైన విద్యార్థులను గురువారం ఎమ్మెల్యే కాలే యాదయ్య పరామర్శించడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. హాస్టల్ లోకి ఎలుకలు వచ్చుటకు కారణాలు టీచర్లను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎలుకలు కరిసిన విద్యార్థులను అధైర్య పడ వద్దని ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత కు చెప్పడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమతో శివరాత్రి పండుగ సందర్భంగా వారి కోసం తెచ్చిన పండ్లు,తినుబండారాలు తేవడం వలన మరింత ఎలుకలు ఎక్కువ వచ్చాయన్నారు. మరొకసారి ఇలాంటి సంఘటన జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**అదన గదులకొరకు 81 లక్షల రూపాయలు మంజూరు...!!**

కేజీబీవి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ప్రతి ఏట పెరగడంతో తరగతి గదులు సరిపోవడం లేదని పాఠశాల



మొత్తం విద్యార్థుల సంఖ్య 261 మంది ఉన్నారు. తరగతి గదులు సరిపోను లేవని తెలుసుకొని ఐదు తరగతి గదులు, ఒక గ్రంథాలయం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

అదేవిధంగా శిథిలమైన ప్రహరీ గోడను త్వరిత గతిన పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,మాజీ ఏఎంసి చైర్మన్ ప్రశాంత్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్లు నరసింహారెడ్డి,ఎండి ఖదీర్, రాజశేఖర్ రెడ్డి,వెంకటేశం, సాయిరాం,నాయకులు కందాడ నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, బుచ్చయ్య,సిద్ధారెడ్డి,దాతపూర్ మల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ భోజ్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుల గూడలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక భావన

### దేవాలయ పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్టాపన - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ దంపతులు -దేవాలయ పునర్నిర్మాణానికి 4,00,000 విరాళం అందజేసిన ఎమ్మెల్సీ

(నందిగామ మార్చ్ 06 ప్రజాకలం ప్రతినిధి)

నందిగామ మండల పరిధి మోత్కుల గూడా గ్రామంలో దేవాలయం పునర్మాణం. విగ్రహ ప్రతిష్టాపన. జీవితంలో పరమపద సోపానాలవంటివి ఈరోజు శ్రీ వినాయక స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో రమణీయంగా, కన్నుల పండుగగా సాగుతుంది. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని గ్రామస్తులు, దేవస్థాన కమిటీ సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా వేద పురోహితులు మధ్య నిర్వహించిన అధివాస హెూమములు, శయ్యాధివాసము, శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు వినాయక, ధ్వజ స్థంభ ప్రతిష్ఠ కార్యక్రమములు, పూర్ణాహుతి కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు వేదమంత్రాలతో నవీన్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. అనంతరము ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పునర్నిర్మాణం వలన, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల వలన, పురోహితుల వేదమంత్రోచ్చరణాల వలన గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటారని అన్నారు. భక్తి భావంవలన ప్రజల మధ్య సాన్నిహిత్యం



పెరుగుతుందని, ఈర్ష, ద్వేషం, అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి, భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణా లు కలుగుతాయని, తద్వారా గ్రామస్తులందరి మధ్యన మంచి సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. ఈ దేవాలయంపున నిర్మాణ కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇప్పటికే4,00,000/- రూపాయల విరాళాలు ఇవ్వగా గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు రెండు రోజులుగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూలగూడ మాజీ సర్పంచ్ నర్సిములు, మామిడిపల్లి ఎంపిటిసి కట్న మాధవి రవీందర్, మొదళ్లగూడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, వీర్లపల్లి మాజీ ఎంపీటీసీ కాట్నాలత శ్రీశైలం, అప్పారెడ్డి గూడా మాజీ సర్పంచ్ జేకే నర్సింహులు, బండోని గూడ మాజీ సర్పంచ్ జెట్ట కుమార్, యండి బేగ్, ఉపసర్పంచ్ శివకుమార్, సింగల్ విండో డైరెక్టర్ నర్సింహా గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, జెట్ట రమెష్, నగేష్, ఈదులపల్లి గణేష్ గౌడ్, శ్రవణ్ గౌడ్, దినేష్ సాగర్, శివ చారి,మాజీ వార్డ్ మెంబెర్స్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్..టీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు

## చరమగితం పాడిన మేధావులు

### బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి



పెద్దపల్లి,మార్చి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కాంగ్రెస్..టీఆరెఎస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలకు మేధావులు చరమగితం పాడారని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ విజయోచ్చవ ర్యాలీ పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కమాన్ చౌరస్తా వరకు కార్యకర్తల నినాదలా మధ్య బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి తో కలిసి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి నూతన ఉత్సహంతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేల మధ్య జరిగిన చీకటి ఒప్పందం పెద్దపల్లి ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్,బీఆరెస్ కుమ్మకు రాజకీయాలకు చెరమాగితం పాడిన మేధావి వర్గం,గెలుపుకోసం కష్ట పడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు,కార్యకర్తల కష్టంతోనే ఇది సాధ్యం అయిందన్న ఆయన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయడంకా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



(నందిగామ మార్చ్ 06 ప్రజాకలం ప్రతినిధి) నిరుపేద కుటుంబలకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో గురువారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు కార్యాలయంలో లబ్ధి పొందిన యువతులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఇట్టి కళ్యాణ లక్ష్మి యువతులకు వరంలా మారాయని నందిగామ తాజా మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి లబ్ధి పొందిన వారిలో నందిగామ గ్రామానికి చెందిన శివగల్లా పోచమ్మ, నానగారి వైష్ణవి, మార్గం బస్వానిల. వీరికి ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ తో కలిసి క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేశారు. అలాగే చేగూరు, అప్పారెడ్డి, గూడ గ్రామాలకు చెందిన పున్నమ్మ, చేగూరు సువర్ణ,మంచిర్యాల హిమబిందు, చిన్నంతర గారి హేమలతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, చించెట్టి కృష్ణ గౌడ్, శివగల్లా సుమన్, రమేష్ లు. పాల్గొన్నారు.

## తెలంగాణ లో పట్టు బిగిస్తున్న భాజపా

### శాసన మండలీల విజయం తో పేట భాజపా శ్రేణుల సంబరాలు



మెదక్ జిల్లా, మార్చ్ 6, ప్రజాకలం పెద్ద శంకరం పేట ప్రతినిధి భవిష్యత్ లో తెలంగాణ లో భాజపా అధికార దూకుడుకు ఈ రెండు పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ శాసన మండలి విజయాలు నిదర్శనమని, ఈ విజయం కార్యకర్త ల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది అని పెద్ద శంకరం పేట మండల భాజపా అధ్యక్షులు కోణం విఠల్ పేర్కొన్నారు. ప్రభారీల,కార్యకర్తల ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ తో ఈ విజయం సాధ్యం అయ్యిందని పేర్కొన్నారు. ఈ గెలుపుకు కారణమైన మండల పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు ..అనంతరం పరస్పరం కార్యకర్తలు, అభిమానులు ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకుంటూ బాణా సంచా తో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం లో మండల సెక్రటరీ బండల శ్రావణ్, కృష్ణ, మంగలి కృష్ణ, ప్రభారీలు అధిక సంఖ్య లో అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర మార్చి 6( ప్రజా కలం ప్రతినిధి) మధిర మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకుడు పిఎ శ్రీనివాస్ గుండెపోటుతో దివంగతులు అవ్వటం జరిగింది . ఈరోజు దశ దిన ఖర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధార బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్య మొదలగు వారు పాల్గొని నివాళులర్పించారు.



## వైరాలో ఈనెల 20న జరిగే రైతు మహాసభను జయప్రదం చేయండి : దొండపాటి

మధిర మార్చి 6 (ప్రజా కలం ప్రతినిధి)

వైరా ఈనెల 20వ తేదీన వైరా కమ్మ వారి కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని



రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా సి పి ఐ కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి పిలుపునిచ్చారు. గురువారం మధిర మండలం మడుపల్లి గ్రామంలో పుచ్చకాయల గాంధీ అధ్యక్షత జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులవైఖరి కారణంగా వ్యవసాయ రంగం పంటల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లో నెట్టి వేయబడి వ్యవసాయం సాగు సంక్షోభంలోకి కూరుకు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ రంగం దెబ్బ తినడంతో అన్ని రంగాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం నిలబడాలంటే సోమనాథ కమిటీ సిఫారసులు అమలు చేయడమే శరణ్యమని వారు పేర్కొన్నారు.

## వరుసగా మట్టి లారీల రవాణ

### దుమ్ముతో నిండిపోతున్న దుకాణాలు
### అనారోగ్యానికి గురవుతున్న వ్యాపారులు, ప్రజలు
### రోడ్డుపై అరకొరగ నీళ్లు చల్లుతున్న కాంట్రాక్టర్



మధిర మార్చి 6( ప్రజా కలం ప్రతినిధి)

మధిర రైల్వే శాఖ నూతనంగా నిర్మిస్తున్న మూడో లైన్ రైల్వే ట్రాక్ కు నిరంతరాయంగా మట్టిని టిప్పర్లు, లారీలతో రవాణా చేస్తుండటంతో దుమ్ము లేచి దుకాణదారులు, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నామని పేర్కొంటున్నారు. ఈ రైల్వే లైన్ నిర్మాణానికి పలు ప్రాంతాల నుండి మట్టి, కంకర లారీలు నిరంతరం ఏదేచ్ఛగా తిరుగుతున్నాయి. అయితే లారీలు తిరిగే సమయంలో దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్ తో నీళ్లు చల్లాల్సి ఉండగా అరకొరగా నీళ్లు చల్లుతుండటంతో దుమ్ము లేచి షాపులలోని కొత్త వస్తువుల పై కూడా దుమ్ము పేరుకుపోయి మురికిగా మారతుండటంతో కొనేవారు కొనడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ దుమ్ము లేవడం వలన దుకాణాల్లో ఉంటున్న వ్యాపారులు రోడ్డుపై నడుస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. ఈ రోడ్డు పక్కనే సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కూడా ఉండటంతో కోర్టుకు వచ్చే వారు సైతం ఈ దుమ్ము వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అధిక లోడుతో ఉన్న టిప్పర్ల తిరుగుతుండడంతో రోడ్డు గుంటలు పడి అధ్వాన్నంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ నిరంతరం రోడ్డుపై నీళ్లు చల్లేలా చూడడంతో పాటు గుంటలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మొత్కూల గూడ గ్రామంలో దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి

### ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన

(నందిగామ మార్చ్ 06 ప్రజాకలం ప్రతినిధి)

నందిగామ మండల పరిధిలోని మొత్కూల్ల కూడా గ్రామంలో దేవాలయ పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న షాద్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో



ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని ఆంజనేయ స్వామి దేవాలయం నందు విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ విశ్వ శంకర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా మాజీ ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ , మండల పార్టీ అధ్యక్షుడు నిజంగా నరసింహ యాదవ్ , మాజీ ఎంపిటిసి దేవల్ల అశోక్ కుమార్ గౌడ్ మరియు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్..

తల్లాడ మార్చ్ 6 (ప్రజా కలం న్యూస్ ): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొర్ల వెంకటరత్నం, నాగేంద్ర దంపతుల మనవడు అన్నప్రాసన్న వేడుక గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



# 30 ఏళ్ల క్రితం ఇండ్ల స్థలాలను కొనుగోలు చేశాం

### ఆ భూమిని లాక్కునేందుకు ఓ పార్టీ నాయకుడు ప్రయత్నం చేస్తున్నాడు
### సాక్షి సంతకాలు చేసిన అతనే, భూమిని లాక్కునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నాడు
### విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన భూ బాధితులు.





పాలేరు మార్చి 06
( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని గురువారం నాయకన్ గూడెం గ్రామంలో 30ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు కొనుగోలు చేయగా, అట్టి భూమిని ఓ పార్టీకి చెందిన నాయకుడు అది మా భూమి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాగా డబ్బులు ఉన్న ఆయన నిరుపేదలమైన మమ్మల్ని కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ మమ్మల్ని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలను బెదిరింపులకు పాల్పడుతున్నాడని, మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. గురువారం నాయకన్ గూడెం గ్రామంలోని తమ నివాస స్థలం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. నాయకన్ గూడెం గ్రామంలోని సర్వేనెంబర్ 253లో సుమారు 13గుంటల ఖాళీ ఇళ్ల స్థలాన్ని 1992వ సంవత్సరంలో గుట్టె పకీరయ్య మాకు 30 ఏళ్ల క్రితం విక్రయించడం జరిగిందన్నారు. గుట్టె పకీరయ్య దగ్గర నుంచి చిలకబత్తిని విజయకు ఒక కుంట, చిలకబత్తిని రాములు కు రెండు కుంటలు, వీరమల్ల లక్ష్మయ్యకు రెండు కుంటలు, ఎండ్లపల్లి పెద్ద వెంకయ్యకు రెండు కుంటలు, అంబటి శ్రీనుకు రెండు కుంటలు, వీరమల్ల శ్రీనివాసుకు రెండు కుంటలు, కొండ వెంకటేష్ కు రెండు కుంటలు మొత్తం ఏడు మందికి ఆ ఖాళీ స్థలాన్ని విక్రయించడం జరిగిందన్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం ఈ భూమిని మేము కొనుగోలు చేశామని, ఈ భూమి కొనుగోలు సమయంలో అన్ని రకాల స్టాంపు కాగితాలు రాసుకోవడం జరిగింది అన్నారు. ఆ భూమికి అడ్డుపడుతున్న నాయకుడు నాడు మేము కొనుగోలు చేసినప్పుడు సాక్షి సంతకం కూడా చేశాడని,ఆ సమయం లో మేము కొన్ని ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవడం జరిగిందన్నారు. ఇన్ని ఏళ్ళపాటు మాట్లాడని ఓ పార్టీ నాయకుడు నాయకన్ గూడెం లో జాతీయ రహదారి మంజూరైన తర్వాత భూములకు రేట్లు పెరిగాయని గత రెండేళ్ల క్రితం ఈ భూమిపైకి వచ్చి చదును చేసే ప్రయత్నం చేశాడని తెలిపారు. ఆ సమయంలో మేము అందరం వ్యతిరేకించడం జరిగిందన్నారు. మా భూమిని గత కొద్ది సంవత్సరాల క్రితం ఎవరికి తెలియకుండా తన కూతురి పేరిట రిజిస్ట్రేషన్ చేసి, ఆ రిజిస్ట్రేషన్ కాపీలు ఆధారంగా ఇది మా భూమి అంటూ కూసుమంచి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని, అప్పుడు పోలీసులు మమ్మల్ని పిలిస్తే మేము మా దగ్గర ఉన్న కాగితాలను చూపించి విషయం తెలియజేశామన్నారు. అప్పుడు పోలీసులు మాకు సపోర్ట్ చేశారని తెలిపారు. కూసుమంచి పోలీస్ స్టేషన్కు కొత్త ఎస్ఐ వచ్చినప్పుడు ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్ కి వెళ్లి మాపై ఫిర్యాదు చేయడం అలవాటైపోయిందని, కొత్తగా వచ్చిన ఎస్ఐలు మమ్మల్ని పిలిపించి వివరాలను అడగటం జరిగేదని, అప్పుడు మేము మా దగ్గర ఉన్న ఆధారాలను చూపించే వాళ్ళమని, ప్రతిసారి కూడా పోలీసులు మాకు మద్దతు చెప్పడం జరిగిందన్నారు. పెద్ద మనుషులు కూడా మా వద్ద ఉన్న ఆధారాలను చూసి మాకు న్యాయం చేశారని తెలిపారు. అయితే ఆ పార్టీ నాయకుడు ఇక్కడ ఎవరు సహకరించడం లేదని కోర్టు లో పిటిషన్ వేశారని, కోర్టులో మేము ఎక్కడ గెలుస్తామేమో అని భయంతో, మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. టిఆర్ఎస్ గవర్నమెంట్ లో మాపై ఇబ్బందులు సృష్టించిన ఆ వ్యక్తి మళ్ళీ కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు, కలెక్టర్కు, గాంధీ భవన్ కు, సచివాలయం కు వెళ్లి దరఖాస్తులు చేస్తున్నాడని, మాపై తప్పుడు, అబద్ధపు మాటలు చెబుతున్నాడని, తద్వారా మమ్మల్ని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమిని అక్రమించేందుకు మాపై కక్ష కట్టి మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఇరుపక్షాలను పిలిపించి మా వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి అధికారులతో విచారణ చేయించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు చిలకబత్తిని విజయ, చిలకబత్తిని రాములు, వీరమల్ల లక్ష్మయ్య, ఎండ్లపల్లి పెద్ద వెంకయ్య, అంబటి శ్రీను, వీరమల్ల శ్రీనివాస్, కొండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యటనను

## జయప్రదం చేయండి..

పాలేరు మార్చి06( ప్రజాకలం న్యూస్)




కూసుమంచి: రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేపటి పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య కోరారు. కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో ఉదయం 9.30గంటలకు సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రారంభోత్సవం కార్యక్రమానికి మంత్రి వర్యులు హాజరవుతున్నారు. అలాగే ఉదయం 10.30గంటలకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు తుర్కగూడెం, కేశ్వాపురం, గోపాలరావుపేట గ్రామాల్లో సీసీ రోడ్ల శంఖుస్థాపన , ప్రారంభోత్సవంతో కార్యక్రమానికి , ఖమ్మం రూరల్ మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కల్యాణ లక్ష్మి చెక్కుల కోసం వచ్చే ఆడబిడ్డలు, వారి తల్లిదండ్రులు తప్పకుండా ఒక రెవెన్యూ స్టాఫ్, ఆధార్ కార్డు తీసుకొని రాగలరు.

### గోపాలరావుపేటలో రేపటి నుంచి

## తిరు కళ్యాణ మహోత్సవ వేడుకలు

### 9న శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణం

పాలేరు మార్చి 06( ప్రజా కలం న్యూస్ )



కూసుమంచి మండలం పరిధిలోని గురువారం జీళ్ళచెరువు పంచాయతీ పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో ఈనెల 8 నుంచి 9 వరకు రెండు రోజులపాటు శ్రీ సీతారామాంజనేయ స్వామి(సంతాన సీతారాము) 21వ వార్షికోత్సవ తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ ప్రతిష్టాపకులు ఇంటూరి శేఖర్ రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 8న ఉదయం 5:30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు సుందరకాండ శ్రీనివాసరావు టీం తో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, సంకీర్తన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల తొమ్మిదిన శ్రీరామ తారక మంత్ర సహిత లక్ష్మీనరసింహ హోమం, పూర్ణాహుతి, పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం 12:30 గంటలకు స్వామివారికి ఎస్.బి. రఘునాథచార్యులు, ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలు హాజరుకావాలని కోరారు.

### డ్వాక్రా సంఘాల కొత్త నాయకత్వాన్ని

## మార్చి 25 లోపు మార్చాలి

### - అనంతగిరి ఏపీఎం లక్ష్మి



అనంతగిరి మండలం మార్చి 6 (ప్రజా కలం )

మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో గురువారం వివోఏలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అనంతగిరి మండల ఏపిఎం లక్ష్మి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న డ్వాక్రా సంఘాలకు కొత్త నాయకత్వాన్ని ఈనెల 25 లోపు మార్చాలని వివోఏలకు ఆదేశాలు జారీ చేశారు గ్రామ సంఘాల్లో కొంత నాయకత్వాన్ని ఎన్నిక చేసేందుకు మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వివోఎల పైనే ఉందన్నారు స్థానిక వివోఏ లు ఎప్పటికప్పుడు సంఘాలపై దృష్టి సారించి బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలపై అదేవిధంగా గ్రామాల్లో పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించే విధంగా చొరవ చూపాలన్నారు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను అంది పుచ్చుకునే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు

## సీతారాం ప్రాజెక్ట్ సాగునీరు విడుదల పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం..



తల్లాడ మార్చి 6 (ప్రజాకలం న్యూస్ ): ఖమ్మం జిల్లాను సాగునీటితో సస్యశ్యామలం చేసే సీతారాం ప్రాజెక్ట్ సాగర్ జలాలు విడుదల పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారాం ప్రాజెక్టు నుండి తల్లాడ మండలానికి వచ్చే లాకులు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కృషితో సాగర్ జలాలు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు రెండు పంటలకు సాగునీరు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని ప్రభాకర్, దిరిశాల నరసింహారావు, రాయల రాము, కొమ్మినేని వెంకటేశ్వరరావు, గోవిందు శ్రీనివాసరావు, తూము వీరభద్రరావు, అనుమోలు బుద్ధిసాగర్, పొన్నం కృష్ణయ్య, గోవింద శ్రీనివాస్ రావు ట్రాక్టర్, గోగినేని తిరుమల రావు, తెదేపా నాయకులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు నల్లమోతు మోహన్ రావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అనురాగ్ కళాశాలలో క్రియేటివ్ కార్నివాల్ టాలెంట్ హంట్ నిర్వహణ

అనంతగిరి మండలం మార్చి 06 (ప్రజాకలం)

మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఐటీ శాఖ పరిధిలోని టాస్క్ ఆధ్వర్యంలో క్లిక్ టాక్స్ సంస్థ సహకారంతో నృత్యం నటన యానిమేషన్ ఫిలిం మేకింగ్ ఫోటోగ్రఫీ తదితర అంశాలలో విద్యార్థులలోని సృజనాత్మక కళలను గుర్తించే విధంగా పర్యావరణ కాలుష్యం డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా బాల కార్మిక వ్యవస్థ లాంటి సంఘ వ్యతిరేక అంశాలలో అనేక ప్రదర్శనలను ప్రదర్శించారు ఫోటోగ్రఫీ షార్ట్ ఫిలిం మేకింగ్ లలో మహిళల రక్షణ అంశాలలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను నాటకాల రూపంలో ప్రదర్శించారు పాటలు పాడటం,నృత్య ప్రదర్శన నటన తదితరాలను కళాత్మకంగా ప్రదర్శించి అలరించారు ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులతో పాటుగా ప్రశంస పత్రాలను అందిస్తామన్నారు వీరిని రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపిక



చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సురేష్ కుమార్ గారు క్లిక్ టాక్స్ సంస్థ మేనేజర్ ఆర్య కళాశాల యాజమాన్యం ప్రతినిధులు కే జైపాల్ రెడ్డి కే పాండురంగా ప్రసాద్ రావు ఎమ్ భూపతిరావు వివిధ విభాగాల అధిపతులు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని కళాశాల టిపివో శ్రీ సాగర్ పర్యవేక్షించారు

## నేడు జిల్లాలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పర్యటన



ఖమ్మం మార్చి 06(ప్రజా కలం న్యూస్) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శుక్రవారం పర్యటిస్తారు. తొలుత ఉదయం 10 గంటలకు చింతకాని మండలం పొద్దుటూరులో బోనాల వేడుకకు హాజరవుతారు. గ్రామంలో నాభి శిల, ముత్యాలమ్మ అమ్మవారి పున: ప్రతిష్ఠ సందర్భంగా.. ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని ప్రఖ్యాత శ్రీ వే%శీ%కటేశ్వర స్వామి దేవస్థానంలో శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరవుతారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ఓ ప్రకటన వెలువడింది.

# నాసిరకం పదార్థాలు కేటాయిస్తే ఫిర్యాదు చేయాలి

నిజామాబాద్,మార్చ్ 06:
(ప్రజా కలం ప్రతినిధి)

డిచ్ పల్లి మండలం ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, డార్మెటరీ, స్టోర్ రూం లను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు ఇప్పటికే ప్రారంభం అవగా, త్వరలో జరిగే టెన్త్ క్లాస్ వార్షిక పరీక్షల కోసం పదవ తరగతి బాలికలకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు తక్షణమే పనులు జరిపిస్తామని అన్నారు. అంతకుముందు కలెక్టర్ రెసిడెన్షియల్ స్కూల్ లో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గదులను సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కాపీయింగ్ కు అవకాశం లేకుండా గట్టి నిఘా నడుమ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ మాధవీ లత, స్థానిక అధికారులు ఉన్నారు.



# మానవత్వం బతికే ఉందని నిరూపించిన రజక దాతలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 06:

ఇటీవల దివంగత గుమ్మల పోషయ్య గంగపుత్ర ముంబై వలసకూలి. గత కొన్ని నెలల క్రితం డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. ఏడాది క్రితం పెళ్ళైన తన కూతురు రమ్య కడుపుతో ఉండడం, తొల్చురు కాన్పు కాబట్టి తన బిడ్డ రమ్యను డెలివరీ కోసం ఇంటికి తెచ్చుకున్నారు. దురదృష్టవశత్తూ తన బిడ్డ డెలివరీ కాక ముందే ఇలా జరగడం చాల బాధాకరమైన విషయం. ఐతే వీరికి రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. ఒక గుంట భూమి కూడా లేని నిరుపేద కుటుంబం. బిడ్డ డెలివరీ సమయంలో హాస్పిటల్ ఖర్చుల కోసం ఎటు తోచని పరిస్థితి. దిక్కు లేనివారికి దేవుడే దిక్కు అన్నట్లు విషయం తెలుసుకున్న ఓ దాత పొలాస మహేష్, మమత రజక గ్రామం మల్లన్న పేట మండలం గొల్లపల్లి జిల్లా జగిత్యాల చెందిన వారు డెలివరీ ఖర్చు ఎంతైనా తాము భరిస్తామని ముందుకు వచ్చారు. హాస్పిటల్ డెలివరీ ఖర్చుల కోసం అక్షరాల 20,101 రూపాయలు మద్దతు చేశారు. పొలాస మహేష్ మమత గార్లు ముంబైలో ఉండడం వలన మహేష్ వాళ్ళ నాన్న పొలాస గంగన్న రజక, మమత వాళ్ళ నాన్న మర్రికంటి చంద్రయ్య రజక గార్లతో గుమ్మల పోషయ్య గంగపుత్ర గ్రామం తక్కలపేల్లి మండలం జగిత్యాల్ జిల్లా పోచయ్య గారి కూతురు రమ్య గంగపుత్ర వారి భార్య లక్ష్మి గంగపుత్ర గారికి డబ్బులు అందించడం జరిగింది. ఒక నిరుపేద ఫ్యామిలీకి మేమున్నామని అండగా నిలిచిన పొలాస మహేష్, మమత రజక గార్లకు మానవత్వం ఇంక బతికే ఉందని నిరూపించి నందుకు శతకోటి వందనాలు.



# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) ఆశయాల సాధనకై అడుగులో అడుగేస్తాం

## సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు గుడికందుల కిషన్

నిజామాబాద్, మార్చ్ 06:
(ప్రజా కలం ప్రతినిధి)

అడవికి మైదానానికి వారధిగా నిలిచి అతి, మితవాదానికి వ్యతిరేకంగా ప్రజాపందాకై పోరుసలిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న స్ఫూర్తితో నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం పోరాడాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు గుడికందుల కిషన్ పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మోర్తాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు గుడికందుల కిషన్ మాట్లాడుతూ ఈనెల 9వ తారీఖున అమరుదు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభను విజయవంతం చేయుటకు పార్టీ శ్రేణులు 9.3.2025న ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ రవన్న సిపిఐ (ఎంఎల్ ) ప్రజాపంథా . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా తరువాత న్యూ డెమోక్రసీ కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపాడు. తన రాజకీయ విధానాలు బతికి ఉన్నన్ని రోజులు ఎన్నో నిందలు వేసిన వాళ్లు ఈరోజు కామ్రేడ్ రవన్న వారసులమని రవన్న ఫోటోలు వేసుకొని తెగ ఫోజులు కొడతున్నారన్నారు. మేమే అసలు సిసలైన వారసులమని ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు.

న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ రవన్న సంతాపసభ పిండిప్రోలులో నిర్వహిస్తే ఇల్లందు నుండి ఇప్పుడు మాట్లాడుతున్న న్యూ డెమోక్రసీ నాయకులు ఒక్కరు కూడా సభకు ఎల్లవద్దని ఆదేశాలు జారీ చేసిన వారు ఈరోజు వారసులమని అంటున్నారని వారు విమర్శించారు. ఈ దేశంలో పేదరికం, అంటరానితనం సామాజిక రుగ్మతలు పోవాలని నూతన స్వామిక విప్లవం కోసం నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడలు ఉండాలని కొట్లాడిన విప్లవకారుడు కామ్రేడ్ రవన్నన్నారు.

రవన్న ఆశయాలను నెరవేర్చడం అంటే ఈ దేశంలో మారుతున్న టువంటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకువెళ్లడమేనని వారు గుర్తు చేశారు. రాయల రవన్న ఆశయ సాధన కోసం కంకణ బద్ధులై ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ప్రజలు ఖమ్మంలో జరిగే రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మోర్తాడ్ మండల నాయకులు దశరథ్, నాయకులు దయాల్ సింగ్, మజీద్, గొల్ల భూమన్న, శ్రీనివాస్, గజానంద్, నాని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా కలం వార్తకు స్పందన

## సీసీ రోడ్డు పనులు చేపట్టేది ఎన్నడో ?

### శీర్షిక పై ఫిబ్రవరి 27 న ప్రజా కలం పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు


ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక
27 Feb 2025 - Page 3
https://epaper.prajakalam.com/clip/44110
సీసీ రోడ్డు పనులు చేపట్టేది ఎన్నడో?
- మంజూరైనా నేటికీ ప్రారంభం కాని సీసీ రోడ్డు పనులు
- రంజాన్ కి మిగిలింది 3 రోజులే..



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ మార్చి 06 (ప్రజా కలం)

నగరంలోనీ ముంతాజ్ నగర్‌లోన గల డ్రైవర్స్ కాలనీలోని డివిజన్ నెం.(12)లో, మస్జీద్ ఎ మహమూద్ ఎదురుగ బిటి రోడ్డు వేయడానికి 3 ఎన్ల క్రితం రోడ్డు మంజూరు చేశారు. కానీ మహమూద్ మసీదు నుంచి నాజ్ మసీదు వరకు రోడ్డు మంజూరైన పనులు చేపట్టడం లేదని ప్రజా కలంలో రాసిన వార్తకు మొరం పనులు గురువారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ముంతాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ఎజాజ్ మరియు డివిజన్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు, సీసీ రోడ్డు పనులు కూడా త్వరగా పూర్తి చెయ్యాలని కోరుతున్నారు.

# ఒంటరి మహిళల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం చేయాలి

## -బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్. - సబ్బని లత

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి
మార్చి 06 (ప్రజా కలం)

దేశంలో ప్రతిగ్రామంలో 200 నుండి 300 మంది ఒంటరి మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్నారని వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టంచేయాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత డిమాండ్ చేశారు.

గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రమ్మ ఫూలే వర్ధంతి సందర్భంగా బహుజన శ్రామిక మహిళలు అనే అంశంపై జరిగిన జిల్లా సదస్సులో ఆమె మాట్లాడుతూ1909లో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో సోషలిస్టుపార్టీ ఆధ్వర్యంలో సమాన పనికి వేతనం,పని గంటలుతగ్గింపు, ఓటు హక్కు తదితర సమస్యలపై 15000 మంది శ్రామిక మహిళలు మొట్టమొదటి సారిగా గళం విప్పిన రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా చరిత్రలో మిగిలిపోయిందని తెలిపారు ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం తోపాటు, భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రమ్మ ఫూలే 128వ వర్ధంతి సందర్భంగా బహుజన శ్రామిక మహిళల హక్కులపై బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సును నిర్వహించారు.భారతదేశంలో బహుజన శ్రామిక మహిళల హక్కులపై విరామేరుగని పోరాటాలు నిర్వహించిన చదువుల తల్లి సావిత్రమ్మ ఫూలే అని తెలిపారు. పోరాట వారసత్వాన్ని బహుజన శ్రామిక మహిళా ఉద్యమాలు భుజస్కంధాలపై మోస్తూ తమ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచినప్పుడే బహుజన శ్రామిక మహిళల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం నమగ్రాభివృద్ధి స్వేచ్ఛా నమానత్వం సౌభ్రాతృత్వం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా నాయకురాలు తూర్పు విమల,ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్: ఫతిమా రాజ్, మహిళా టౌన్ ఎస్ఐ పుష్పా, గౌరవ అతిథిగా జి.ఆర్ సుజాత తెలంగాణ ఫ్యామిలీ మహిళా కోఆర్డినేటర్ నిజామాబాద్ సదరన్ హోం సూపరింటెండెంట్ జ్యోత్స్న ఎన్జీవో నాయకులు వర్ని రాజయ్య, బహుజన శ్రామిక మహిళా ఉద్యమ నాయకులు ప్రమీల, నిజామాబాద్ నగర కమిటి నాయకులు స్వాతి, పద్మిని, నవిపేట్ పోసాని జిల్లాలోని వివిధ మండలాల నుండి మహిళలు పాల్గొన్నారు





# ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మ దహనం:

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ మార్చి 06 (ప్రజా కలం)

నగరంలోనిఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ నాయకులు ఎంపీ ధర్మపురి అర్వింద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ కాంగ్రెస్ కార్పొరేటర్ గడుగు రోహిత్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం విషయంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిపై ఎంపీ అర్వింద్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. బోధన్ లో అన్నివర్గాలకు అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశంతో కేంద్రీయ విద్యాలయం కోసం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్థలం చూపించారన్నారు. కానీ సుదర్శన్ రెడ్డిపై అర్వింద్ అసత్య ఆరోపణలు చేశారన్నారు. మరోసారి ఇలా ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు మునీర్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం లో ఘనంగా రేమాండ్ ఎ కె ఫ్యాషన్ క్లాత్ షోరూం ప్రారంభం

## ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన రాజగోపాల్ రెడ్డి

ఎల్బీ. నగర్, మార్చి 6(ప్రజా కలం )

వనస్థలిపురం ఎన్జిఓస్ కాలనీ కోటక్ మహీంద్రా బ్యాంకు ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రేమాండ్ ఏకే ఫ్యాషన్ క్లాత్ షోరూం ను మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గురువారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి యజమాని అమిత్ కు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా స్వయం కృషితో ఇలాంటి క్లాత్ షోరూమ్ ను ఏర్పాటు చేసిన యజమాని ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యమైన, ప్రామాణికమైన వస్త్రాలను ప్రజలకు తక్కువ ధరలో అందించాలని ఆయన కోరారు. యజమాని అమిత్ ఆర్థికంగా ఎదుగుతూ ఇలాంటి షోరూమ్స్ ని మరిన్ని ఏర్పాటు చేసి మరి కొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్తలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.









## మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇఫ్తార్ విందు ఏర్పాటు

ఎల్లారెడ్డి మార్చ్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని మైనార్టీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం రాత్రి విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు ఏంఐఎం పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ రజాక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నమాజ్ చేసి, ఇఫ్తార్ విందులో పండ్లను ఆరగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో బిజెపి నేతల సంబరాలు...

ఎల్లారెడ్డి మార్చ్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఇటీవల జరిగిన ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య, చిన్నమలై అంజిరెడ్డిలు విజయం సాధించడంతో గురువారం బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి, పోలీస్ స్టేషన్ ముందున్న శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని తిన్నారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ఎటు చూసినా బిజెపి మోడీ హవా కొనసాగుతుందని వారు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, అధికార కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజేష్, మండలాధ్యక్షుడు నర్సింలు, బిజెపి రాష్ట్ర నాయకులు దేవేందర్, పైడి ఎల్లారెడ్డి, మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు నక్క గంగాధర్, ప్యాలాల రాములు, ఎస్ఎన్ రెడ్డి, బాల్ రాజ్, సత్యనారాయణ, కిష్టయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు సతీష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శంకర్, ఆయా మోర్చాల నాయకులు అశోక్, రాజు, సాయిలు, రవి, రాములు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మీర్ పెట్ స్వాగత్ గ్రాండ్ వివేక్ నంద చౌరస్తా లో బిజెపి సంబరాలు

**బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ పట్టభద్రుల ఉపాధ్యాయులు**

**మీర్పెట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి**

మహేశ్వరం, మర్చి 06, (ప్రజా కలం)

ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఘనవిజయం సాధించిన మల్క కొమరయ్య కి కరీంనగర్ నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ విజయాన్ని కైవసం చేసుకున్న బిజెపి బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి అంజిరెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ మీర్పెట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి గారు మరియు తులసి ముకేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీర్పేట్ కార్పొరేషన్ మీర్ పెట్ చౌరస్తాలో స్వాగత్ గ్రాండ్ వివేక్ నంద చౌరస్తా వద్ద బానసంచ కాల్చి మిఠాయిలు పంచుకోవడం జరిగింది.. బిక్షపతి చారి మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టభద్రులకు బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడింది. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ కుటుంబానికి, నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ఈ విజయం అంకితం. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన భారతీయ జనతా పార్టీ ఓటు వేసి గెలిపియడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు వారి విజయానికి పనిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు అందరికీ ప్రత్యేక మైనధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి,జిల్ల కో ఆప్షన్ సభ్యులు కోడూరు సోమేశ్వర్,గాజుల మదు, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి గౌరీశంకర్, కీసర కృష్ణారెడ్డి, బిజెపి పార్టీనాయకులు గడ్డం జగన్, జేడీ కుమార్, తిరుపతి రెడ్డి కాశీరాం యాదవ్, సత్తయ్య, సుధాకర్,విక్కీ సాగర్ ప్రవీణ్ ప్రశాంత్ శ్రీనివాస్ రెడ్డి. నరేందర్ గౌడ్.చందు, గోపాల్,శివకుమార్ చారి, శ్రీధర్, అనిల్, రవి.వెంకటేష్ రంగారెడ్డి రజిని,లత శ్రీ, అర్పిత, హరిత రెడ్డి,మల్లేష్. చంద్రశేఖర్ చారి. మురళి చారి బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జేనిగే కొమురయ్య కాలనీలో నీటి సమస్య ను పరిష్కరించాలి

**బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన**

**భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి**

మహేశ్వరం,మర్చి 06, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ జనగే కొమురయ్య కాలనీలో గత ఆరు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొని ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలనీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి నేతృత్వంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ సరస్వతి మేడంకి వినతి పత్రం అందజేశారు. కాలనీలో తాగునీటి సరఫరా అందకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ డిపార్ట్మెంట్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. పైగా, సమస్య తమ పరిధిలోకి రాదని, మున్సిపల్ కమిషనర్ను సంప్రదించాలని వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు సమాధానం చెప్తున్నారు. నీటి సరఫరా లేకుండానే బిల్లులు, అత్యాశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కాలనీలో నీటి సరఫరా అందించకుండానే ఒక్కో ఇంటికి ?17,000 చొప్పున వాటర్ బిల్లులు జారీ చేయడం జరిగింది తగిన నీటి వసతి లేకుండా ప్రజలను ఇలా బిల్లుల భారంతో వేధించడం అన్యాయమని రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ వాసుల సమస్యను గమనించిన కమిషనర్




## అన్ని కుల సంఘాలను నమ్మించి మోసం చేసిన సబితా ఇంద్రారెడ్డి

**శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకోవడం సరికాదు**

**ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డికి లేదా అందెల శ్రీరాములు యాదవ్**

మహేశ్వరం, మర్చి 06, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జెన్నాయిగూడ గ్రామంలో అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రావిర్యాల గ్రామానికి సంబంధించిన రెడ్డి, పద్మశాలి, నాయీ బ్రాహ్మణ, యాదవ, గంగ పుత్రులు తదితర కులాలకు ఒకే ప్రదేశంలో భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అదే భూమిలో భవన నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేసి అన్ని కుల సంఘాలను నమ్మించి వారి ఓట్లతో ఎన్నికల్లో గెలుపొందారు తీరా ఇప్పుడు చూస్తే అదే భూమిలో ఈరోజు లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణం కొరకు మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేయడం ఏంటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్ల నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు తన హామీలను నమ్మి మోసపోయారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని కుల సంఘాల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డి కి లేదా అని ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సబితా ఇంద్రారెడ్డి అన్ని కుల సంఘాలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలోనే అన్ని కుల సంఘాలకు స్థలాలు కేటాయిస్తూ పట్టాలు ఇచ్చినట్లయితే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ భూముల సర్వేలు చేసి వాటి లెక్క ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి కుల సంఘాలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని లేనియెడల అన్ని కుల సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

రెండు రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి స్పందిస్తూ, "రెండు రోజులు కాదు, వారం రోజులు సమయం తీసుకోండి. కానీ ఈ సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు.



## స్థానికులకే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

- -ఐటీ శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు
- - ఫోర్త్ సిటీ నిర్మాణం కోసం కే ఎల్ ఆర్ కృషి
- - డీసీపీ లెన్స్ కార్ట్ నిర్మాణాలకు భూమి పూజ
- - భూనిర్వాసితుల రుణం తీర్చుకుంటాం
- - మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, మర్చి 06, (ప్రజా కలం)

ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చే ప్రతీ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో డీసీపీ కార్యాలయం, లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాల్లో రూ. 12 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ లెన్స్ కార్ట్ పరిశ్రమ ఏర్పాటుకు 52 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. రూ. 1500 కోట్ల పెట్టుబడితో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించే కళ్ల అద్దాల పరిశ్రమలో 1500మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భూములిచ్చిన రైతన్నలకు ఫ్లాట్లు, పరిహారం, ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తామని ఐటీ మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం




కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ఇక్కడి రైతులకు తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. లెన్స్ కార్ట్ పరిశ్రమతో మహేశ్వరం నియోజకవర్గం బ్రాండ్ ఇమేజ్ మరింత పెరగనుందని తెలిపారు. తాను చెప్పగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు సహా ఉన్నతాధికారులు, పరిశ్రమల నిర్వాహకులకు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి సహా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐబిబిఓ రాష్ట్రస్థాయి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి



మహేశ్వరం, మర్చి 06, (ప్రజా కలం)

ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన రెండు తెలుగు రాష్ట్రాల ప్రతిభా వంతులకు అవార్డుల మహోత్సవం శ్రీ త్యాగరాయ గానసభ చిక్కడపల్లి హైదరాబాదు నందు గురువారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది. తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రా డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతిభ వెలుగులోకి రావాలంటే పోటీలు అనివార్యం అని కార్పోరేషన్ చైర్మన్ నర్సింహారెడ్డి అన్నారు. విద్యబోధనలో ప్రతిభతో పాటు నైతిక విలువల విద్య అనివార్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్య విషయంలో ఎంతో శ్రద్ధతో ఉన్నారని కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. విజేతలైన రెండు రాష్ట్రాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, కరస్పాండెంట్ లకు అవార్డులు అందజేశారు. కార్యక్రమానికి కళారత్న మల్లం రమేష్ అధ్యక్షత వహించారు. సినీ నటులు అశోక్ కుమార్, జెన్నీ, ఘర్షణ శ్రీనివాస్, ప్రముఖ సైకాలజిస్ట్ బి వి సత్య నగేష్, ఐబిఓ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ, తెలంగాణ ఇన్చార్జ్ కావ్య, ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్ అజిత్ బేగ్, గాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, నాగసాయి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు రామ కృష్ణను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, కళాకారులను, ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ సభ్యులను చైర్మన్ నర్సింహారెడ్డి రెడ్డి సత్కరించి, విజేతలను అభినందించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

గజ్వేల్:06 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు కరీంనగర్, మెదక్ నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాదించడంతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి విజయం కట్టబెట్టిన ఉపాధ్యాయులకు, పట్టబదులందరికీ ధన్యవాదాలు అని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలు బిజెపి కె మద్దతు తెలపడంపై ప్రజలు బిజెపి వైపే ముగుచూపుతున్నారననే దానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణలో ఏ ఎన్నిక జరిగిన బిజెపి విజయ డంక మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యేల్లు రామిరెడ్డి, ఉప్పల మధుసూదన్, జశ్వంత్ రెడ్డి, ఏర్పుల వెంకటరమణ, పెడిచెడ్ వెంకటరెడ్డి, రామచంద్ర రెడ్డి, కొన్నే రాజిరెడ్డి, టేకులపల్లి రామ్ రెడ్డి, చిలువేరి జనార్ధన్, శశిధర్ రెడ్డి, లక్ష్మీ నరసింహ రెడ్డి, ఏగొండ, గర్నెపల్లి కృష్ణమూర్తి,సూర్యరావు, పెండ్యాల శ్రీనివాస్, బారు అరవింద్, ఐల మహేందర్, కొన్నే రాజశేఖర్ రెడ్డి, పంజాల వెంకట్ గౌడ్, మంద వెంకట్, దేవేందర్, సురేష్, రమేష్,గణపతి,బయ్యారం నరసింహారెడ్డి, రవి,కహిత రవీందర్ రెడ్డి, గుర్రం శ్రీధర్, రెక్కీ గౌడ్, శేఖర్ గౌడ్, బైరి రవి,మంతూరి మమత,సరిత, సుమతి, భక్తమాల, నరసింహ చారి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ వీఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### ఆరోగ్యశ్రీ ద్వారా క్లిష్టమైన ఆపరేషన్ చేసి రోగికి ఉపశమనం

**గజ్వేల్ నియోజకవర్గం:**
**06 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ నియోజకవర్గం లోని వంటిమామిడి ఆర్ విఎం హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స ఆర్ విఎం వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ తో బాధపడుతున్న ఓ రోగికి శాస్త్ర చికిత్స చేసి కణతిని తొలగించారు. ఈ సందర్భంగా ఆర్ విఎం హాస్పిటల్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో హాస్పిటల్ సూపరిండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ హాస్పటల్లో ఇప్పటికే అనేక రకాల చికిత్సలు నిర్వహిస్తున్నామని,ఈ క్రమంలోనే గత ఎనిమిది నెలల కిందట క్యాన్సర్ చికిత్సను సైతం ప్రారంభించామని అన్నారు.ఆంకాలజీ శస్త్ర చికిత్సలు,రేడియేషన్ థెరపి,కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.ఇందులో భాగంగానే హనుమకొండ జిల్లా నడికుడ మండలం, రామకృష్ణాపుర గ్రామానికి చెందిన ఎరుకల సాంబయ్య(65) కడుపు నొప్పితో బాధపడుతూ



నగరంలోని ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స చేయించుకునే ప్రయత్నం చేసి చివరకు ఆర్ విఎం హాస్పిటల్ కి వచ్చారని అన్నారు.అయితే వారికి ప్యాంక్రియాటిస్ క్యాన్సర్ తో కూడిన ఒక భారీ కనితిని గుర్తించడం జరిగిందని అన్నారు. దీంతో మా వైద్యుల బృందమైన జనరల్ సర్జన్ టి శ్రీనివాస్,సర్జికల్ ఆంకాలజిస్ట్ ఎంఎస్ఎస్ కీర్తి,సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సుబ్రహ్మణ్యేశ్వర బాబు,అనేస్తీసియ వైద్యుడు వంశీ కిరణ్ లు కలసి పది గంటల పాటు శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని, సాంబయ్య కడుపులోని క్యాన్సర్ కనితిని విజయవంతంగా తొలగించి ఆర్ విఎం హాస్పిటల్ శస్త్ర చికిత్సలో మరో మైలురాయిని సాధించామని అన్నారు.

ఆరోగ్యశ్రీ ద్వారా ఇంతటి అరుదైన చికిత్సను పూర్తి చేయడం ఇలాంటి రోగులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు.డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర బాబు మాట్లాడుతూ కడుపు లోపల చేసే అరుదైన శస్త్ర చికిత్సలో సాంబయ్యకు చేసింది విశేషమైనదని అన్నారు.ఆర్ విఎంలో అన్ని రకాల పరికరాలతో పాటు ఉత్తమైన వైద్య బృందం,నర్సింగ్ కేర్ వల్లే చికిత్స విజయవంతంగా పూర్తయి రోగి పూర్తి ఆరోగ్యంతో 12 రోజులలోనే డిస్చార్జ్ అవ్వడం జరుగుతున్నదని అన్నరు.

రోగి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సాంబయ్యను నగరంలోని రెండు ప్రముఖ హాస్పిటల్స్ కి చికిత్స కోసం తీసుకువెళ్లామని,రూ.8 నుంచి 10 లక్షలు ఖర్చు అవుతుందని అన్నారన్నారు.నిరుపేదలమైన తాము అంతటి ఖరీదైన చికిత్స చేసుకోలేమని వాపోతున్న తరుణంలో,ఆర్ వి ఎం హాస్పిటల్స్ గురించి తెలుసుకొని ఇక్కడికి వచ్చామని అన్నారు.ఇక్కడి వైద్య బృందం రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ ద్వారా ఇంతటి కఠినమైన శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తి చేసి సాంబయ్యకు పునర్జన్మను ప్రసాదించారని అన్నారు.తమ కుటుంబం అంతా ఆర్ విఎం హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

## మృతుడి కుటుంబానికి అర్థిక సాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:06 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )



గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన నాళపల్లి పెంటయ్య (86)అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు.గురువారం రోజు బిఆర్ఎస్ మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు,ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,మర్కూక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తో కలసి అర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దామరకుంట మాజీ సర్పంచ్ మాధరి గాయిత్రి బాలనర్సయ్య,నాయకులు బి.రాజు,మాదరి రాజు,లింగ యాదయ్య,తదితరులున్నారు.

## కుకునూర్ పల్లి లో బిజెపి విజయోత్సవ సంబరాలు

### -బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి

గజ్వేల్:02 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

భారతీయ జనతా పార్టీ బలపరిచిన కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్,నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి భారీ విజయోత్సవ సంబరాలలో భాగంగా గురువారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బానసంచాలు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ గౌరారం క్రిష్ణ,జనరల్ సెక్రెటరీలు దాసరి స్వామీ,రెడ్డమైన నాగరాజు ఉపాధ్యక్షులు బోనాల రాజు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఏలేశ్వరం నాగరాజు,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు డాకూరి కుమారస్వామి,యువ మోర్చ మండల అధ్యక్షుడు ఈసాల నవీన్ మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పలుగొనడం జరిగింది,ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి భారతీయ జనతా పార్టీనీ కుకునూరుపల్లి మండలంలోని గ్రామాలలో మరింత బలపరుస్తామని విశ్వాసం వ్యక్తం చేశాడు.



## మహిళా డిగ్రీ కళాశాలలో గృహోపకరణాల తయారీలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం

గజ్వేల్:06 మార్చ్ 2025( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగాధిపతి కళాశాల కన్వీనర్ డాక్టర్.జె.ఉమారాణి,కో కన్వీనర్ పి.జ్యోతి ఆధ్వర్యంలో గృహోపకరణాల తయారీలో



నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఒకరోజు కార్యశాలలో భాగంగా గృహ నిర్వహణకు సంబంధించిన వస్తువులను తయారు చేయు విధానము మరియు వాటికి అవసరమైన వస్తువులను వాటిని ఎంత పరిమాణంలో ఉపయోగించాలి అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ఫినాయిల్,ఫ్లోర్ క్లీనర్,లిక్విడ్ సోప్,డిటర్జెంట్, రూమ్ ఫ్రెష్నర్,హ్యాండ్ వాష్ వంటి ఉత్పత్తులను ఎలా తయారు చేయాలి అనే విషయాన్ని పి.జయంతి (సేవా భారత్ సంస్థ ప్రతినిధి )ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.ఈ కార్యశాల కన్వీనర్ డాక్టర్ జె.ఉమా రాణి విద్యార్థినులు ఈ వర్క్ షాప్ ద్వారా యువ ఎంటర్ ప్రైనర్లుగా ఎదగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ కమలా క్రిస్టియాన,పి శ్రీలత,ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి,అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజు,అధ్యాపక అధ్యాపకే తర బృందం మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పద్మశాలి కార్మికుల భూమిని ప్రభుత్వ స్థలమంటూ

## కూల్చివేతలు సబబు కాదు

### భావన ఋషి అధ్యక్షుడు సీతాంజనేలు

మల్కాజిగిరి,మార్చి06,(ప్రజా కలం ప్రతినిధి)

పద్మశాలి కార్మికుల భూమిని ప్రభుత్వ స్థలం అంటూ కాప్రా తాసిల్దార్ కార్యాలయం వారు అక్రమంగా తమ ఆధీనంలో ఉన్న భూమి ప్రహరీ రేకులను కూల్చివేసారని శ్రీ భావనాఋషి కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడు సీత ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం కాప్రా రెవెన్యూ మండలం పరిధి శ్రీ భావన ఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు చేనేత కార్మికుల కోసము 1984 లో ఏర్పాటై టౌన్షిప్ నిర్మించారు. అందులోని కాప్రా రెవెన్యూ మండలం పరిధిలోని సర్వేనెంబర్ 158 లో 2 ఎకరాల 10 గుంటల భూమి ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 710 కి సంబంధించింది అంటూ కాప్రా తాసిల్దార్ ప్రహరీ రేకులను ఇటీవల కూల్చివేసి ప్రభుత్వ బోర్డును అమర్చారు.సొసైటీ హైకోర్టును ఆశ్రయించి డబ్ల్యూ పి నెం: 21378/ 2024 కేసు వేయడం జరిగినది.03-03-2025 రోజున జస్టిస్ బి. విజయ్ సేన రెడ్డి హైకోర్టు వద్ద డబ్ల్యూ పి నెం: 6516/2025 ఆర్డర్ సర్వే నెం: 158 లో 2 ఎకరాల 10గుంటల ల్యాండ్ శ్రీ భావనఋషి కో- ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కి సంబంధించిందని అని దానిలో ఎలాంటి జోక్యం తహశీల్దార్ కాప్రా,ఆర్డీవో కీసర వాళ్ళు ఎలాంటి ఇంట్రప్షన్ చేయరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలియజేశారు. అయినప్పటికీ కాప్రా , తాసిల్దార్ కార్యాలయం వారు గురువారం B/349/2025 నోటీసు జారీ చేస్తూ స్థలానికి సంబంధించిన రికార్డులను సబ్మిట్ చేయమని ఆదేశాలు జారీ చేశారు.పొజిషన్ కు



సంబంధించి ఏర్పాటు చేసిన ప్రహరి రేకుల ను జెసిబి తో కాప్రా రెవిన్యూ అధికారులు తొలగించారని తెలిపారు.ఈ నాడు ప్రభుత్వాధికారులు హై కోర్ట్ ఆదేశాలను ఉల్లంగిస్తూ పద్మశాలి కులస్తుల కు సంబందించిన నేత కార్మికుల స్థలమును ప్రభుత్వ స్థలమని రెవెన్యూ అధికారులు చేస్తున్న ఆగడాలు బీసీలను అనచివేయడానికి ప్రభుత్వం, అధికారులు చేస్తున్న ఈ అన్యాయాన్ని పోరాడేందుకు మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామన్నారు.పెద ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటము ఆపేది లేదని ఈ సందర్భముగా తెలియజేశారు.ఈ కార్యక్రమములో అతినాగారం సుదేష్,పున్న రమేష్,అవ్వారు రామకృష్ణ, గుర్రం విశ్వేశ్వర్ రావు,కర్నాటి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా గురుమంచి అశోక్ చారి

మల్కాజిగిరి,మార్చి06,(ప్రజా కలం ప్రతినిధి)

కుషాయిగూడ ఆర్టీసీ డిపో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా గురుమంచి అశోక్ చారి ఎన్నికయ్యారు. గురువారం జి ఆర్ ఎస్ ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన కుషాయిగూడ డిపో బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో కుషాయిగూడ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గురుమంచి అశోక్ చారిని గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.అశోక్ చారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అశోక్ చారి మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగా రావలసిన హక్కులను దక్కించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పాలకులను యాచించకుండా రాజకీయాలను శాసించే విధంగా బీసీలలో చైతన్యం తీసుకో రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చీర ఉపేందర్ కార్యదర్శి తోడేటి శ్రీనివాస్ కోశాధికారి మచ్చ బాబు గౌడ్,సహాయ కార్యదర్శులు శ్రీశైలం, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు జి ఎన్ వి సతీష్ ను పరామర్శించిన మైనంపల్లి

మల్కాజిగిరి మార్చ్06 (ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమారును మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స తీసుకొని ఇంటి వద్ద ఉన్న సతీష్ ను వారి నివాసం కి వెళ్లి మైనంపల్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పై ప్రేమ్ కుమార్,నక్క ప్రభాకర్ గౌడ్,బి కే శ్రీనివాస్,గుండా నిరంజన్,సంతోష్ రాందాస్ ముదిరాజ్,ఇస్తారి,కన్నా తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్, బీజేపీ చీకటి రాజకీయలతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం

### ఢిల్లీలో చక్రం తిప్పుతా అన్న సిపాయి గల్లి ఎలక్షన్లో ఎందుకు నిలబడడం లేదో చెప్పాలి

### బిఆర్ఎస్ బిజెపి ది ఫెవికాల్ బంధం

### -బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



మహేశ్వరం, మర్చి 06, (ప్రజా కలం)

ఇటీవల జరిగిన టీచర్స్, గ్రాడ్యువేట్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం బీజేపీ, బిఆర్ఎస్ చీకటి రాజకీయలతోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బ్యాంకు ఎక్కడా చెక్కు చెదరలేదు గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేసిన అడ్డగోలు అవినీతి తో కేసీఆర్ కుటుంబం అనేక కేసులలో ఉందని దీంతో క్విడ్ ప్రో కో పద్ధతిన బిఆర్ఎస్ బీజేపీ లు వారి వారి లాభాల కోసం పని చేస్తున్నాయని గత పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఈ ఒప్పందాలు అమలు అవుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా లోపాయకారి ఒప్పందం తో బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే బీజేపీ 8 సీట్లు గెలిచిందని అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ 22 మంది ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఉన్న కూడా పోటీకి దూరంగా ఉండి బీజేపీని గెలిపించింది. కాంగ్రెస్ గెలవలేదు అంటున్న BRS ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీకి జీరో వచ్చిందని గుర్తు చేసుకోవాలని అన్నారు. ఇది తాత్కాలిక విజయమే ఈ ఎన్నికలకు రాబోయే ఎన్నికలకు ఏమి సంబంధం ఉండదని అన్నారు.

# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాప్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

## తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 955353 9999

## ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

## కెరీర్ గైడన్స్ బుక్లెట్ ఆవిష్కరించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

భువనగిరి రూరల్ మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి):

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనంతారం గ్రామ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డా? ర్యాకల శ్రీనివాస్ గారి సౌజన్యంతో ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం "స్టూడెంట్ మిత్ర కెరియర్ గైడెన్స్ బుక్లెట్" అనే ఒక పుస్తకాన్ని రూపొందించి విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తిచేసిన వెంటనే చదివిన ఉన్నత చదువుల కొరకు, ప్రతి విషయాన్ని క్లుప్తంగా బుక్లోట్లో పొందుపరిచిందని తెలిపారు. రూపొందించబడిన కెరీర్ గైడెండ్స్ బుక్లెట్ దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు. భువనగిరి మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారందరికీ ఈ బుక్లెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ రంగరాజన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి లావణ్య, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

తుర్కపల్లి, మార్చి 06(ప్రజా కలం ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టి జేయు జిల్లా అధ్యక్షుడు ఎండి షానూర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టుకి టీజేయు అండగా ఉంటుందని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక



యూనియన్ అని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి పట్టాలను అందజేసి ఇందిరమ్మ గృహ పథకంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టు 15 వేల రూపాయల ఫింషన్ సదుపాయం కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ బురాన్, ఉపాధ్యక్షుడు నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసి పాల్గొన్నారు

## మహిళలు స్వేచ్ఛ సమానత్వం కోసం ఉద్యమించాలి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

భూదాన్ పోచంపల్లి మార్చ్ 06, (ప్రజా కలం ప్రతినిధి)

మహిళలు స్వేచ్ఛ సమానత్వం కోసం ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు పగిళ్ల లావణ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను




వేగవంతం చేస్తుందని అన్నారు. శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదని మహిళా హక్కులు మానవ హక్కుల లో భాగమే కానీ బిజెపి ప్రభుత్వం మహిళల హక్కులను అరిస్తుందని పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళ చట్టాలను రద్దుచేసి పారిశ్రామిక లాభాల కోసం కోడులు తెచ్చిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింసలు బాగా పెరిగాయని మహిళలకు సమాన పనికి సమాన వేతనం, హింసను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశంలో మహిళలు అభద్రత తో జీవిస్తున్నారని మతోన్మాదం మత్తులో చెలరేగిపోతునాదని మహిళలు సంఘటితమై ప్రతిఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు అందెల జ్యోతి, బంధారపు నిర్మల, అబ్బావతి లక్ష్మి, పన్నీరు విజయ, కందాడి రాములమ్మ, బందెల జయమ్మ, బందారపు సమంత, కొంత నిర్మల, నడికుడి మంజుల, అందెల బాలమని తదితరులు పాల్గొన్నారు.

## వైభోపేతంగా శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### దేవత మూర్తులను దర్శించుకున్న సినీనటి అంజలి సినీ నటుడు శ్రీనివాస్ రెడ్డి

### సినీనటి అంజలి సత్కరిస్తున్న కోట మల్లారెడ్డి పుష్పలత

భూదాన్ పోచంపల్లి మార్చ్ 06, (ప్రజా కలం ప్రతినిధి)

మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం కార్యక్రమం వైబోపేతంగా జరిగింది కళ్యాణ మహోత్సవానికి సినీనటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి హాజరై దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం బలిహరణం సుప్త వాహనం పూర్ణాహుతి పూజా కార్యక్రమం వేద పండితులచే మంత్రోచ్చారణ నడుమ జరిగాయి. కళ్యాణానికి భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కోట పుష్పలత మల్లారెడ్డి పాల్గొన్నారు.






# మైనింగ్ రంగంలో మహిళా సాధికారత

## : సముచిత ప్రాధాన్యం, నాయకత్వానికి పెద్దపీట

హైదరాబాద్, మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి):

అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా "మైనింగ్ రంగంలో మహిళల పాత్ర" అనే కార్యక్రమాన్ని సీఐఎల్ సహకారంతో గనుల మంత్రిత్వ శాఖ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, ఆ శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే, తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి పాల్గొన్నారు. మైనింగ్ పరిశ్రమల్లో మహిళలు కీలక పాత్ర పోషించేలా చూసే విషయంలో తమ నిబద్ధతను వారు వ్యక్తం చేశారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గనుల తవ్వకం రంగంలో సాధికారత, పురోగతికి ప్రతీకగా జ్యోతి ప్రజ్వలన చేయాల్సిందిగా కార్యక్రమానికి హాజరైన మహిళలను మంత్రులు ఆహ్వానించారు. అనంతరం మైనింగ్ రంగానికి విశేష సేవలందించిన 46 మంది నిపుణులను కేంద్ర మంత్రులు, తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సన్మానించారు. ఈ రంగంలో అడ్డంకులను అధిగమించి, పరిశ్రమలను పురోగతిలో నడిపించినందుకు ఐబీఎం, టాటా, జీఎస్ఐ, అదానీ, వేదాంత వంటి ప్రముఖ సంస్థలతో పాటు 10కి పైగా ప్రైవేటు కంపెనీలు, ఎన్జీఓలు, పలు పీఎస్యూలకు చెందిన మహిళలను ఈ సందర్భంగా గౌరవించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన మైనింగ్ విభాగాల మహిళా అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది గనుల తవ్వకం రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి చేస్తున్న సహకార చర్యలను ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ రంగంలో మహిళల ప్రాముఖ్యత గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఈ రంగంలో మహిళల విలువైన సహకారాలను గుర్తిస్తున్నట్లు తెలిపిన ఆయన పురుషాధిక్య పరిశ్రమలో సమాన అవకాశాలను సృష్టించడానికి మరిన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. లింగ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, మైనింగ్లో మహిళా నిపుణులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సతీష్ చంద్ర దూబే వివరించారు. గనుల తవ్వకం సహా అన్ని రంగాల్లో మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు.

**మైనింగ్ రంగంలో మహిళా సాధికారత: నిపుణుల చర్చ**

ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలోని అన్ని విభాగాలకు చెందిన నిపుణులతో రెండు బృంద చర్చలను కూడా నిర్వహించారు. మైనింగ్ రంగంలో మహిళా సాధికారతకు సంబంధించిన సవాళ్లు, వ్యూహాలపై తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. నిపుణుల చర్చ : మైనింగ్ లో సమ్మిళితత్వంపై మహిళల దృక్పథం %– % సవాళ్లు, ముందుకు తీసుకెళ్లే మార్గాలు మైనింగ్ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న అవరోధాలతోపాటు సమ్మిళితత్వాన్ని ఏ విధంగా ప్రోత్సహించవచ్చన్న అంశాలపై ఇందులో చర్చించారు. ఈ చర్చకు అనుసంధానకర్తగా జేఎన్, ఎఫ్ఏ శ్రీ నిరుపమ్ కొట్రు వ్యవహరించారు. మైనింగ్ రంగంలో మహిళల క్రియాశీల భాగస్వామ్యం, వారి నేతృత్వానికి అవకాశం కల్పించేలా నిర్మాణాత్మక, సాంస్కృతిక మార్పుల ఆవశ్యకత దిశగా ఆయన చర్చను ముందుకు నడిపారు. చర్చలో పాల్గొన్న నిపుణులు తమ వ్యక్తిగత ప్రస్థానానికి సంబంధించి ముఖ్యమైన అంశాలను వివరించడంతోపాటు.. మరింత సమగ్రమైన, సహాయక వాతావరణాన్ని సృష్టించేందుకు ఆచరణాత్మక పరిష్కారాలను సూచించారు.

**నిపుణుల చర్చ : గని రంగంలో మహిళా సాధికారత – సమ్మిళితత్వం, ఆవశ్యకత, మార్గం, కొనసాగింపు**


మహిళలను సాధికారులను చేయడంతోపాటు మైనింగ్ రంగాన్ని మరింత సమ్మిళితం చేయడానికి అవసరమైన చర్యలపై నిపుణులతో కూడిన రెండో బృందం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ చర్చకు అనుసంధానకర్తగా జేఎస్ (ఎఫ్ఎంఎన్) శ్రీమతి ఫరీదా ఎం. నాయక్ వ్యవహరించారు. లింగపరమైన అవరోధాలను బద్దలు కొట్టడానికి, ఈ రంగంలో మహిళలకు సమాన అవకాశాలు లభించేలా చేయడానికి అవసరమైన మార్గాలను ఇందులో చర్చించారు. ఎప్పటికప్పుడు మహిళలకు సమాన అవకాశాలను అందించి ఈ రంగంలో వారు ముందుకు నడిచేలా చేయడంలో మార్గదర్శకత్వం, నాయకత్వం, విధానపరమైన కార్యక్రమాల ప్రాధాన్యాన్ని నిపుణులు చర్చించారు.

ఈ రంగంలో మహిళలు ప్రాతినిధ్యం వహించడం మాత్రమే కాకుండా, సాధికారతను కూడా సాధించి ఉన్నతంగా ఎదగడం కోసం సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఈ రెండు చర్చల్లోనూ నిపుణులు స్పష్టం చేశారు. మార్గనిర్దేశాన్ని, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం నుంచి సహాయక విధానాలను అమలు చేయడం వరకు.. మైనింగ్ రంగంలో మహిళలకు సమానావకాశాలను కల్పించడంలో ఉమ్మడి నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. మైనింగ్ రంగంలో నారీ శక్తి అస్తిత్వం పెరుగుతోందనడానికి వారి విజయాలే నిదర్శనం. భవిష్యత్తు తరాల్లో స్ఫూర్తిని నింపి ముందుకు నడిచేలా అవి ప్రోత్సాహాన్నిస్తాయి. అవకాశాలను కల్పించి, మైనింగ్ రంగంలో మహిళలకు వారి అభ్యున్నతికి, విజయాలకు భరోసానివ్వడంలో ప్రభుత్వ, పరిశ్రమల కృతనిశ్చయాన్ని ఈ కార్యక్రమం పునరుద్ఘాటించింది. సాధికారత, సమ్మిళితత్వం, నాయకత్వాల ప్రాధాన్యాన్ని ప్రముఖంగా పేర్కొనడం ద్వారా.. మైనింగ్ పరిశ్రమ నిరంతర పురోగతి, విజయాల్లో మహిళల పాత్ర అత్యావశ్యకమని ఈ చర్చలు ప్రభావవంతంగా చాటాయి.

# మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత ఫ్రెష్ కార్డ్‌తో మహిళల ప్రయాణాన్ని సరసమైనదిగా మార్చిన ఫ్రెష్ బస్

హైదరాబాద్, మార్చి 6. (ప్రజాకలం ప్రతినిధి):

మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మార్చి 7 మరియు 8 తేదీలలో తమ అన్ని మార్గాల్లో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే మహిళలకు ఉచిత ఫ్రెష్ కార్డులను అందిస్తోన్న ఫ్రెష్‌బస్. ఈ ఆఫర్ ఫ్రెష్‌బస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకునే మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా, వారు తమ తదుపరి 10 ట్రిప్పులలో ప్రతిదానికీ రూ. 50 తగ్గింపు పొందగలరు. ఫ్రెష్‌బస్ ఫ్రెష్ కార్డ్ తరచుగా ప్రయాణించేవారికి ప్రతి ప్రయాణంలో పొదుపును అందిస్తుంది. అందువల్ల, క్రమం తప్పకుండా ప్రయాణించే వ్యక్తులకు తాజా కార్డు మరింత ప్రయోజనకరంగా మారుతుంది. మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఫ్రెష్‌బస్




మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డును తీసుకువచ్చింది. మార్చి 7, 8 తేదీలలో ప్రయాణించే మహిళలకు ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డులను అందించగలరు. దీని ద్వారా వారు తరువాత ఆరు నెలల పాటు చేసే 10 ట్రిప్పులపై రూ. 500 తగ్గింపు (ఒక్కో ట్రిప్పుకు రూ. 50 తగ్గింపు) పొందగలరు. ఈ ఆఫర్ Freshbus.com మరియు ఫ్రెష్‌బస్ యాప్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫ్రెష్‌బస్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సుధాకర్ రెడ్డి చిర్రా మాట్లాడుతూ, "ఫ్రెష్‌బస్ ప్రజలకు రవాణాను అందించడమే కాదు, వారి మాట వింటుంది. మహిళా ప్రయాణికుల నుండి అభిప్రాయాలను తీసుకోవడం ద్వారా, వారి ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి మేము గణనీయమైన చర్యలు తీసుకున్నాము. 24/7 మహిళా హెల్ప్‌లైన్‌ను ప్రారంభించాము. మహిళలకు ఇంటర్‌సిటీ ప్రయాణాన్ని మరింత సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళలకు వారి ప్రయాణాన్ని మరింత సరసమైనదిగా చేయడానికి మేము ఉచిత ఫ్రెష్ కార్డ్ అందిస్తున్నాము" అని అన్నారు.

ఫ్రెష్‌బస్ ఇప్పటివరకు 6.5 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించింది. ఈ ప్రయాణీకులలో, 1.94 లక్షలు అంటే 30% మంది మహిళలు. గతంలో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే ప్రతి నలుగురు ప్రయాణికులలో ఒకరు మహిళ కాగా నేడు, ప్రతి ముగ్గురు ప్రయాణీకులలో ఒకరు మహిళ. ఇది సంస్థ సేవలపై మహిళలకు పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేతనాలు పెంచలేదు

మేడ్చల్ మార్చి 6. (ప్రజాకలం ప్రతినిధి):

మేడ్చల్ జిల్లా మున్సిపల్ కమిటీ అధ్యక్షులు హరినాథ్ అధ్యక్షతన యాప్రాల్ కార్యాలయం నందు సమావేశం గురువారం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కమిటీ సభ్యులందరూ హాజరైయ్యారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు చర్చించారు. ఈసమావేశానికి మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి కే. యేసురత్నం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేతనాలు పెంచలేదని, పిఆర్సి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేర్మినెంట్ కార్మికులకు నాలుగు డీఏల్ ఇయ్యాలని పిఎఫ్ సిపిఎఫ్ లెక్కలు సరిగా కార్మికులకు సమాచారం తెలుపుట లేదన్నారు. ఈ సమాచారంలో చర్చించడం జరిగిందన్నారు. కార్మికుల యొక్క సమస్యలను పరిష్కారం చేయుట కొరకు రాబోయే కాలంలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గతంలో జిహెచ్ఎంసిలో పనిచేయు కార్మికులకు పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్స్ ఇచ్చేవారు ఇంతవరకు పనిచేయుటకు కిట్లు ఇయ్యలేదని గుర్తు చేశారు. చీపిరి కట్టలు కూడా లేవు అదేవిధంగా మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ... కార్మికులకు ఎండలు బాగా ఉన్నందువలన ఐదు గంటలకు వచ్చి 12 గంటల వరకు హాజరైసి వారికి ఇంటికి పంపియ్యాలి, ప్రతి ఏరియాలో నీటి సరఫరా చేయాలని, కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ కూడా ఇవ్వాలని మున్సిపాల్ అధికారులకు వారికి తెలపాలని కోరారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి .శ్రీనివాస్, మున్సిపల్ సంఘం మాజీ అధ్యక్షులు రాములు మేడ్చల్ జిల్లా మున్సిపల్ కార్యదర్శి బి ఐ శ్రీనివాస్, కమలమ్మ సుశీల, నీలమ్మ,




శ్రీదేవి, జిల్లా కమిటీ మెంబర్లు మరియు అల్వాల్ మండల సిపిఐ కార్యదర్శి సహదేవ్, సీనియర్ నాయకులు జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాంసాహారులకు అత్యుత్తమ మైనది మధూస్ హెర్బల్ చికెన్

## -యన్.యం.ఆర్.ఐ.డైరెక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దే



హైదరాబాద్, మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి): యాంటీబయాటిక్స్ లేకుండా వినియోగదారులకు సురక్షితమైన ,రుచికరమైన మరియు పోషకాలతో కూడిన చికెన్ అందించటానికి మధూస్ హెర్బల్ చికెన్ వారు చేస్తున్న కృషి అభినందనీయమని ఐసిఏఆర్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దే అన్నారు.గురువారం ఉదయం హైదరాబాద్ లోని ఐసిఏఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన మధూస్ హెర్బల్ చికెన్ ప్రారంభం గా జరిగిన సాంకేతిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆకలి సూచికలో 125 దేశాలలో భారతదేశం 111 వ స్థానంలో ఉండటం భారత జనాభా యొక్క పోషక అవసరాలను పెంచాల్సిన అవసరాన్ని సూచిస్తుందని అన్నారు.మాంసంతో సహా జంతు ఆధారిత ఆహారాలు ప్రోటీన్,విటమిన్ మరియు ఖనిజ అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు.మాంసం ఉత్పత్తి,ప్రోసెసింగ్ మరియు వినియోగ సాంకేతికత ల ద్వారా ఆధునిక వ్యవస్థీకృత మాంసం రంగం అభివృద్ధికి సంస్థ చేస్తున్న కృషిని,వివిధ కార్యకలాపాల గురించి కూడా ఆయన వివరించారు.వ్యవసాయ వ్యాపార ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్,సైంటిస్ట్ మరియు పిఐ డాక్టర్ యం.ముత్తు కుమార్ పరిశుభ్రమైన మాంసం ఉత్పత్తి యొక్క ప్రాముఖ్యత ,విలువ జోడింపు ,పశువుల సరఫరా గొలుసులో వ్యవస్థాపకులు మరియు స్టార్టప్ లకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంక్యుబేషన్ కార్యక్రమం ద్వారా వారందరికీ మద్దతు లభిస్తుందని ఆయన తెలియచేసారు.

విలువలతో కూడిన వ్యాపారం చేయటం తన నైజం అని ప్రజలకు ఆరోగ్యకరమైన చికెన్ అందించటానికి అనేక ప్రయోగాల అనంతరం ఈ హెర్బల్ చికెన్ ను అందుబాటులోకి తెచ్చామని మధూస్ హెర్బల్ ఫార్మ్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వసంతు మధుసూదన్ రెడ్డి అన్నారు.ఇందుకు విశేష కృషి చేసిన పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్ హైదరాబాద్ ప్రొఫెసర్ గుర్రం.శ్రీనివాస్ మరియు ముఖ్యంగా మాకు సలహాలు సూచనలు ఇస్తూ మాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఐసిఏఆర్-యన్ యం ఆర్ ఐ డైరక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దే గారికి అలాగే సైంటిస్ట్ డాక్టర్ ముత్తు కుమార్ గారికి ఆయన ధన్యవాదాలు తెలియచేసారు.

మధూస్ హెర్బల్ చికెన్ పెంచే విధానం యాంటీబయాటిక్స్ లేకుండా ఫైటో బయాటిక్స్ తో కూడిన మూలికల సమాహారంతో పూర్తి శాఖాహారం ఇస్తూ ఎలా మధూస్ హెర్బల్ చికెన్ తయారు చేస్తున్నది అలాగే ఐసిఏఆర్-యన్ యం ఆర్ ఐ నిబంధనలకు అనుగుణం గా చేస్తున్న ప్రాసెసింగ్ విధానాన్ని గురించి మధూస్ హెర్బల్ చికెన్ సి ఈ ఓ యస్.వి.రామప్రసాద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఎంతో ఆరోగ్యకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు మేధావులు ,విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు

# గోవర్ధన గిరిధారిగా లక్ష్మీనృసింహుడు

**యాదగిరిగుట్ట, మార్చి 06 ( ప్రజా కలం ప్రతినిధి )**

మహిమాన్విత క్షేత్రం, ఏకశిఖరవాసుడుగా యాదగిరికొండ పై వేంచేసిన అవతారమూర్తి నృసింహుడు గురువారం 'గోవర్ధన గిరిధారి' గా శ్రీకృష్ణుడి అవతారంలో దర్శనమిచ్చారు. లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్న స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో లక్ష్మీనాథుడు నరసింహుడిని గోవర్ధనగిరిధారిగా ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. నందుడి రాజ్యంలో ఇంద్రుడి ఆజ్ఞతో అగ్నిదేవుడు మేఘాల ద్వారా కురిపించిన రాళ్ల వర్షం నుంచి గోపాలులను రక్షించిన ఘట్టాన్ని అలంకరించారు.శ్రీకృష్ణుడు తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు ఈ అలంకార వైభవాన్ని భక్తులకు వివరించారు. పట్టుపీతాంబరాలు ధరించిన శ్రీకృష్ణ పరమాత్మ ఒక చేతిలో పిల్లనగ్రోవి, మరో చేతి చిటికెన వేలి పై గోవర్ధన పర్వతాన్ని అలంకరించి ప్రధానాలయ మండపంలో సేవించారు. చతుర్వేదాలు, మూలమంత్ర జపాలు చేస్తున్న రుత్వికగణం ముందు నడుస్తుండగా, భక్తుల గోవింద నామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు."





# మాజీ మంత్రి జానా రెడ్డికి కీలక పదవి !



### ముఖ్య ప్రభుత్వ సలహాదారుడిగా నియామకం?

### జానా రెడ్డి తో సీఎం రేవంత్ భేటీ

### రాజకీయాలకు దూరంగా ఉన్న జానా రెడ్డి

హైదరాబాద్, మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి): మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియత్ నేత జానారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఆయనకు ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమించనున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి , మాజీ మంత్రి జానా రెడ్డి నివాసానికి చేరుకుని భేటీ అయ్యారు. కేబినెట్ భేటీకి ముందు సీఎం రేవంత్‌రెడ్డి జానారెడ్డితో భేటీ కావతం కాంగ్రెస్ లో చర్చకు దారి తీసింది. మరోవైపు ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి ఇదివరకే స్పష్టం చేశారు. దీంతో జానారెడ్డికి ఆ పోస్టు తప్పనిసరి కానుందని సమాచారం. గతంలో ఉమ్మది రాష్ట్రానికి హెూం మంత్రిగా, పలు శాఖలకు మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. జానారెడ్డితో సీఎం ఏ ఏ అంశాలు చర్చించారనేది కూడా ఆసక్తిగా మారింది. ఇది ఇలా ఉంటే జానారెడ్డి కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. తన రాజకీయ వారసులుగా కుమారులను రంగంలోకి దింపగా,వారు ఇద్దరు చట్టసభలకు ఎన్నికయ్యారు. రఘువీర్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా, జయవీర్‌రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గెలిచారు.

# గెలుపు ఓటములు సహజం

**: మంత్రి పొన్నం ప్రభాకర్**

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్

### - సంజయ్ కి రాజకీయ అవగాహనలేదని వ్యాఖ్య

### -కేంద్ర నిధులు తేవాలి,ఫనులు చేపట్టాలని సవాల్

### ఎయిట్ లైన్ రహదారి నిర్మణం ఎప్పుడని ప్రశ్న

హైదరాబాద్, మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి): ఎన్నికల్లో గెలుపోటములు సహజమని రాష్ట్ర మంత్రి పొన్ని ప్రభాకర్ వెల్లడించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఆయన ధీటుగా సమాధానం చెప్పారు.రంజాన్ గిఫ్ట్ ఇచ్చానంటూ మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు ఆయన అవగాహనలేమి కి నిదర్శనమి ఎద్దేవ చేశారు.కేంద్రం నుంచి వచ్చే నిధులు, పనులు




తీసుకురావాలని సవాల్ విసిరారు. రామగుండం నుంచి హైదరాబాద్ వరకు ఎయిట్ లైన్ రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.మరోవ వైపు బీఆర్ఎస్ బిజెపి మైత్రిని తెలిపే ముచ్చటని, రెండూ కలిసి కాంగ్రెస్ ను ఓడించాయని ఆయన తెలిపారు. కేసీఆర్,హరీష్ రావు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే అభ్యర్థులను పెట్టకుండా బిజెపితో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. కేటీఆర్, కేసీఆర్, హరీష్ ఎటు ఓటు వేశారో సమాధానం చెప్పాలన్నారు.బీజేపీ చెల్లని ఓట్ల అంత మెజార్టీ కూడా రాలేదని, ఎందుకు అంత మిడిసిపాటని ధ్వజమెత్తారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినామని తెలిపిన ఆయన సమీక్షించుకుంటాము స్పష్టం చేశారు. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ లతీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గతంలో టూరిజం ఆర్కియాలజీ మినిస్టర్ గా పనిచేశారని, హైదరాబాద్ కు ఏం చేశారో తెలుపాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల బీజేపీ నేటికీ వివక్ష చూపుతూనే ఉందన్నారు. తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో బిజెపి ఎంపీలు ఎందుకు కృషి చేయడం లేదని నిలదీశారు.


# 'హర్ హెల్తీ స్పైన్'

## మహిళల స్పైనల్ హెల్త్ క్యాంపెయిన్ ఆవిష్కరించిన 'ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ - సీఎస్ఎస్‌హెచ్ '




హైదరాబాద్, మార్చి 6 (ప్రజాకలం ప్రతినిధి): ఎన్స్యూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త క్యాంపెయిన్ని ఈరోజు కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఆవిష్కరించారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతమవుతున్నారు. ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం తో స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్), దాదాపు మూడు వేలకు మందికి పైగా క్లయింట్లను పరిశీలించగా, అందులో 75 శాతం మంది మహిళలు స్పైన్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. మహిళల్లో నానాటికి పెరుగుతున్న వెన్నెము సమస్యలు సుదీర్ఘ పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ఎంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రంలో కిరణ్మయి పెండ్యాల: ఫార్చున్ 500 కంపెనీలకు మాజీ సీనియర్ ఎగ్జిక్యూవ్, యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్ చైర్‌పర్సన్, సంగీతారాణి గుమ్మి: ఐక్యాచ్ కమ్యూనికేషన్ ఇండియా లిమిటెడ్ ఎండీ, వేదా సంపత్: హెల్త్‌కేర్ టెక్ అండ్ లైఫ్ సైన్సెస్ ఎర్లీ స్టేజ్ ఇన్వెస్టర్, సుష్మిత సుందర్(మోడరేటర్): ఆర్ఐసీహెచ్- హెడ్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, మృదుల కోరాడ ఆసియా ట్రాక్ & ఫీల్డ్ మెడలిస్ట్ & కోచ్ ఆదాయపు పన్ను అధికారి, స్వప్న ఆరెల్లి ఇన్ఫోసిస్‌లో టెక్నాలజీ లీడ్ తో పాటు వైద్య నిపుణులు, ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్స్, నిజ జీవితపు విజేతలను ఒకే వేదికపై తీసుకువచ్చి ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం, రోజువారీ మార్పులు తీసుకురావడం, సరికొత్త ఆలోచనల ద్వారా మహిళల్లో సమస్యలను పరిష్కరించడం ధ్యేయంగా జరిగింది.

హర్ హెల్తీ స్పైన్ ద్వారా మహిళల్లో వెన్నెముక సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని నరేష్ కుమార్ పగిడిమర్రి, CEO మరియు సహ వ్యవస్థాపకుడు, CSSH మరియు nSure హెల్తీ స్పైన్ పేర్కొన్నారు.




# ఎమ్మెల్యే చేతుల మీదుగా "లిటిల్ కిడ్జ్ కేర్ సెంటర్" ప్రారంభం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ -2 రింగ్ రోడ్డు వద్ద డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "లిటిల్ కిడ్స్ కేర్ సెంటర్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com